





సమాజ హితం – మా అభిమతం

www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. TEL TEL/2023/89778








రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 182, పేజిలు : 12, వెల రూ. 5/- సోమవారం -24 - ఆగష్టు - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA





### డీవైఎఫ్ఐ చరిత్రలో తొలిసారి..

## కేరళ అధ్యక్షురాలిగా మహిళ

- డీవైఎఫ్ఐకి చింతా జెరోమ్ నియామకం
- త్రిశూర్‌లో జరిగిన 16వ రాష్ట్ర మహాసభలో ఈ నిర్ణయం
- ప్రధాన కార్యదర్శిగా ఎం. విజన్, కోశాధికారిగా ఆర్. రాహుల్
- ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మార్పులు
- మాజీ మేయర్ ఆర్య రాజేంద్రన్‌కు రాష్ట్ర సెక్రటేరియట్‌లో చోటు

## హర్మ్యూజ్ జలసంధి మాదే... మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్




- హర్మ్యూజ్ జలసంధిని అమెరికా కొత్త భూభాగంగా అభివర్ణించిన ట్రంప్
- మ్యాప్ సహా సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను భ్రమలుగా కొట్టిపారేసిన ఇరాన్
- ఇరాన్‌పై అత్యంత కఠినమైన ఆంక్షలకు సిద్ధమవుతున్న అమెరికా

# హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

### లండన్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

- ★ విద్యా హబ్‌గా హైదరాబాద్.. కేంబ్రిడ్జ్, లండన్ వర్సిటీలకు రేవంత్ ఆహ్వానం
- ★ హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుపై లండన్ వర్సిటీ సానుకూలత
- ★ కేంబ్రిడ్జ్ వర్సిటీ ప్రతినిధులతోనూ సీఎం బృందం చర్చలు
- ★ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్ల ఆసక్తి




హైదరాబాద్: తెలంగాణకు అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రితో పాటు మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని బృందం 'లండన్ యూనివర్సిటీ'ని సందర్శించింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ప్రతినిధులు వెల్లడించారు. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, విద్యా రంగంలో ఉన్న అవకాశాలను సీఎం బృందం మిగతా 2 లో

# రేవంత్‌కు క్షమాపణ చెప్పాల్సిందే

- కొండా సురేఖకు ఎమ్మెల్యేల అల్టిమేటం
- సీఎం రేవంత్‌పై మంత్రి సురేఖ కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో దుమారం
- కూతురి మాటలతో తనకు సంబంధం లేదన్న మంత్రి కొండా సురేఖ
- సురేఖను కేబినెట్ నుంచి తొలగించాలని 20 మందికి పైగా ఎమ్మెల్యేల డిమాండ్
- సీఎంకు బహిరంగ క్షమాపణ చెప్పాలని గట్టిగా పట్టుబట్టిన శాసనసభ్యులు



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల వివాదం మరింత ముదిరింది. సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, ఆమె సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మిగతా 2 లో




### రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు బ్రేక్..

## కేంద్రంపై ఖర్గే ఫైర్

- సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణ
- కేంద్రం కావాలనే ఈ నిర్ణయం తీసుకుందని ఖర్గే ఆరోపణ
- పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలను అడ్డుకోవడం తగదన్న కాంగ్రెస్ చీఫ్
- ఈ చర్య వల్ల రాష్ట్రానికే కాక దేశానికి కూడా నష్టమని విమర్శ

### అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు

## ఆకర్షణీయ కేంద్రంగా మారింది

### యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోంది

- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు
- కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్న జెన్-జీ ఇంజనీర్లపై ప్రధాని ప్రశంసలు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ గుర్తుగా ఆగస్టు 23న అంతరిక్ష దినోత్సవం
- 'వికసిత భారత్' లక్ష్యంతో ఈ ఏడాది అంతరిక్ష దినోత్సవ వేడుకలు



ఢిల్లీ: జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతోందని, పెట్టుబడిదారులకు ఒక 'ఆయస్కాంతం'లా మారిందని మిగతా 2 లో




## గచ్చిబౌలి విషాదం.. అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం: హైడ్రా కమిషనర్

- గచ్చిబౌలిలో ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి మృతి
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ రంగనాథ్
- అంజయ్యనగర్‌లోని అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చేస్తామని ప్రకటన
- సెట్‌బ్యాక్‌లు లేని భవనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడి

### నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా..

## టీచర్లలో టీచర్ గా..!

- విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం
- లోకేశ్ ఆచరణాత్మక శైలిపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి హర్షం




అమరావతి: విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అనుసరిస్తున్న వినూత్న పంథా అందరినీ ఆకట్టుకుంటోంది. సంప్రదాయ పర్యటనలకు భిన్నంగా, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ఆయన నేరుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమవుతున్నారు. మిగతా 2 లో

## కొత్త ఆలోచనలతో పార్టీని బలోపేతం చేయాలి

- బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ
- ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంతో ప్రధాని మోదీ సమావేశం
- యువతను లక్ష్యంగా చేసుకుని 'యువ సంవాద్' కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- యూపీ, పంజాబ్ ఎన్నికల సన్నద్ధతపై త్వరలో పార్టీ సమీక్ష
- 'వందేమాతరం'పై కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ బీజేపీ తీర్మానం




ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ నూతన జాతీయ పదాధికారులతో సమావేశమయ్యారు. కొత్త ఆలోచనలు, దృక్పథాలతో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో పార్టీకి ఉన్న సంబంధాలను మరింతగా పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన మిగతా 2 లో




### కాకినాడ నర్సింగ్ విద్యార్థినుల వివాదం..

## సీఎం చంద్రబాబు జోక్యంతో సుఖాంతం

- కాకినాడ ఎస్‌కే నర్సింగ్ కాలేజీలో విద్యార్థినుల మధ్య ఘర్షణ
- సీఎం చంద్రబాబు సమీక్షించి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ
- రంగంలోకి దిగిన కలెక్టర్, ఎస్పీ.. విద్యార్థులకు భద్రత, వసతి కల్పన
- సమస్య సామరస్యంగా పరిష్కారం కావడంతో వివాదం సద్దుమణిగింది
- ప్రభుత్వ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేసిన బాధిత విద్యార్థులు

### అపెక్స్ 2036 ద్వారా 2036 ఒలింపిక్స్‌కు

# క్రీడాకారులను సిద్ధం చేస్తాం

### క్రీడా రంగంలో కలిసి పనిచేద్దామని బ్రిక్స్ దేశాలకు ముఖ్యమంత్రి పిలుపు

- ➤ బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రుల గాలా డిన్నర్ లో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు
- ➤ విశాఖ కేంద్రంగా బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సీఎం ప్రతిపాదన
- ➤ క్రీడలు ఆరోగ్యం, ఉపాధి, ఆర్థిక ప్రగతికి దోహదపడతాయని వ్యాఖ్య
- ➤ అమరావతి స్పోర్ట్స్ సిటీ, నెల్లూరు క్రీడా ఉపకరణాల హబ్ ఏర్పాటు ప్రణాళికలు





అమరావతి: భాష, సంస్కృతి, భౌగోళికంగా విభిన్నమైన బ్రిక్స్ దేశాలను క్రీడలు, యువత ఏకం చేస్తాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న బ్రిక్స్ దేశాల యువజన, క్రీడల మంత్రుల సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన గాలా డిన్నర్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా, బ్రిక్స్ దేశాల మధ్య క్రీడా భాగస్వామ్యాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు విశాఖ కేంద్రంగా మిగతా 2 లో

## డీవైఎఫ్ఐ చరిత్రలో తొలిసారి..
# కేరళ అధ్యక్షురాలిగా మహిళ

కేరళ : సీపీఎం అనుబంధ యువజన విభాగం 'డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' (డీవైఎఫ్ఐ) కేరళ విభాగం చరిత్రలో నూతన అధ్యాయం ఆవిష్కృతమైంది. సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలిగా తొలిసారి ఒక మహిళా నేత ఎన్నికయ్యారు. త్రిశూర్‌లో జరిగిన 16వ రాష్ట్ర మహాసభలో చింతా జెరోమ్‌ను ఈ కీలక బాధ్యతలకు ఎంపిక చేశారు. ఈ విషయాన్ని డీవైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు ఏ.ఏ. రహీం అధికారికంగా ప్రకటించారు. నూతన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కల్లియాస్సేరి ఎమ్మెల్యే, ఎస్‌ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం. విజిన్‌ను, కోశాధికారిగా ఆర్. రాహుల్‌ను నియమించారు. కొల్లాం జిల్లాకు చెందిన చింతా జెరోమ్.. ఎస్‌ఎఫ్ఐ ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. కేరళ విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ పొందిన ఆమె, ప్రస్తుతం డీవైఎఫ్ఐ కేంద్ర కమిటీతో పాటు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. గతంలో ఆమె డాక్టరేట్ థీసిస్, కొన్ని వ్యాఖ్యలపై వివాదాలు తలెత్తినప్పటికీ, పార్టీలో ఆమె ఎదుగుదల నిరంతరాయంగా సాగింది. మరోవైపు, తిరువనంతపురం మాజీ మేయర్ ఆర్య రాజేంద్రన్‌కు 25 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర సెక్రటేరియట్‌లో చోటు దక్కింది. ఆమె భర్త, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కే. సచిన్ దేవ్‌కు నూతన ఉపాధ్యక్షులలో ఒకరిగా అవకాశం కల్పించారు.

# హార్ముజ్ జలసంధి మాదే...
# మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

ఢిల్లీ: అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా అభివర్ణిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు హార్ముజ్ జలసంధిని అమెరికా భూభాగంగా చూపిస్తున్న ఒక మ్యాప్‌ను ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఆదివారం మరోసారి పోస్ట్ చేశారు. ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. సౌత్ కరోలినాలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ "నేను హార్ముజ్ జలసంధిని ప్రస్తుతం అమెరికా భూభాగంగానే చూస్తున్నాను" అని స్పష్టం చేశారు. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా నావికాదళం దిగ్బంధనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జలమార్గం గుండా రాకపోకలను అమెరికాయే నియంత్రిస్తోందని, దీనిని అధికారికంగా అమెరికా భూభాగంగా ప్రకటించే ఆలోచనను కూడా ఆయన గతంలో ప్రస్తావించారు. ప్రపంచంలోని ఐదో వంతు సముద్ర చమురు రవాణా ఈ మార్గం గుండానే జరుగుతుంది. ట్రంప్ వాదనలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం 'భ్రమలు' మాత్రమేనని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కజెం ఘరిబబాది కొట్టిపారేశారు. అమెరికా తన హామీలను నెరవేర్చి, వైఖరి మార్చుకునేంత వరకు హార్ముజ్ జలసంధి మూసే ఉంటుందని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయీ వంటి ఇతర అధికారులు స్పష్టం చేశారు. తమపై అమెరికా కొత్తగా విధించబోయే ఆంక్షలను కూడా టెహ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్, ఇరాన్‌పై విధించనున్న కొత్త ఆంక్షల వివరాలను త్వరలో వెల్లడించనున్నారని తెలుస్తోంది. ఇవి ఇరాన్‌పై ఇప్పటివరకు విధించిన వాటిలో అత్యంత కఠినమైనవని, దేశ ఆర్థిక వ్యవస్థను, ముఖ్యంగా చమురు వాణిజ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా వీటిని రూపొందించినట్లు అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతంలో అమెరికా దిగ్బంధనం కారణంగా నౌకా రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే, కొన్ని నౌకలు అమెరికా భద్రత నడుమ లేదా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఇలాంటి జలసంధులపై ఏ ఒక్క దేశానికీ పూర్తి ఆధిపత్యం ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు.

## కాకినాడ నర్సింగ్ విద్యార్థినుల వివాదం..
# సీఎం చంద్రబాబు జోక్యంతో సుఖాంతం

అమరావతి: కాకినాడలోని ఎస్కే నర్సింగ్ కాలేజీలో ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థినులకు ఎదురైన వివాదం ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో సామరస్యంగా పరిష్కారమైంది. ఈ ఘటనపై సమీక్ష నిర్వహించిన సీఎం, తక్షణమే ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో యంత్రాంగం వేగంగా స్పందించి సమస్యను సద్దుమణిగేలా చేసింది. వివరాల్లోకి వెళితే, కాకినాడలోని ఎస్కే నర్సింగ్ కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థినుల పరస్పర దాడులకు సంబంధించిన ఘటన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వచ్చింది. దీనిపై ఆయన వెంటనే స్పందించి, సమస్యను తక్షణం పరిష్కరించాలని సీనియర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు అందిన వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ రంగంలోకి దిగారు. అధికారులు విద్యార్థుల భద్రతకు పూర్తి హామీ ఇచ్చారు. వారికి అవసరమైన వసతి సౌకర్యాలను కల్పించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాజమాన్యంతో చర్చించి వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించారు. ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించిన తీరు, కల్పించిన భరోసా పట్ల ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల సత్వర చర్యల వల్ల వివాదం మరింత ముదరకుండా సుఖాంతమైంది.

## రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు బ్రేక్..
# కేంద్రంపై ఖర్గే ఫైర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సాగాల్సిన ఈ పర్యటనను కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఖర్గే, విదేశీ పర్యటనల ద్వారా ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాలకు పెట్టుబడులను ఆహ్వానిస్తారని పేర్కొన్నారు. "అమెరికాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రవాస భారతీయులు అత్యధిక సంఖ్యలో నివసిస్తున్నారు. రాష్ట్రాల్లో పరిశ్రమల స్థాపనకు వారిని ఆహ్వానించేందుకే ముఖ్యమంత్రులు ఇటువంటి పర్యటనలు చేపడుతుంటారు. అలాంటి కీలక పర్యటనకు అనుమతి నిరాకరించడం అన్యాయం" అని ఆయన మండిపడ్డారు. "కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన వారికి తక్షణమే అనుమతులు మంజూరు చేస్తోంది, కానీ తెలంగాణ ముఖ్యమంత్రి విషయంలో మాత్రం వివక్ష చూపుతోంది" అని మల్లికార్జున ఖర్గే ఆక్షేపించారు. విదేశీ పెట్టుబడులు రావడం వల్ల రాష్ట్రంతో పాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని, తద్వారా భారీగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, రాష్ట్రాలకు లభించే పెట్టుబడులు అంతిమంగా దేశాభివృద్ధికి తోడ్పడతాయని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి కీలక పర్యటనలను అడ్డుకోవడం ద్వారా తెలంగాణ ప్రగతికి విఘాతం కలిగించేలా కేంద్రం వ్యవహరించడం సరికాదని మల్లికార్జున ఖర్గే హితవు పలికారు.

# కొత్త ఆలోచనలతో పార్టీని బలోపేతం చేయాలి

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సంస్థాగత సమావేశాలు ఇలాంటి కొత్త ఆలోచనలకు వేదికగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఫొటోలను పంచుకున్నారు. "సంస్థాగత సమావేశాలు పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి కొత్త ఆలోచనలను అందిస్తాయి. కొత్త బృందంతో సమావేశం అద్భుతంగా జరిగింది," అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ప్రధానికి బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్వాగతం పలికారు. ఈ వారం మొదట్లో ప్రకటించిన నితిన్ నబిన్ కొత్త జాతీయ బృందంతో ప్రధాని మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి. ఈ కొత్తగా నియమించిన 65 మంది సభ్యుల బృందంలో 51 మంది కొత్త ముఖాలకు అవకాశం కల్పించడం గమనార్హం. రాబోయే రోజుల్లో చేపట్టబోయే పలు సంస్థాగత, ప్రజా సంబంధ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా యువతతో మమేకం కావడమే లక్ష్యంగా 'యువ సంవాద్' (యువతతో సంప్రదింపులు) కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. 14 ఏళ్లు పైబడిన యువతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమాల సమన్వయ బాధ్యతను భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)కు అప్పగించారు. అలాగే, రాబోయే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించారు. దీనిపై సమీక్షించేందుకు ఆదివారం పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్.. రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లతో మరో సమావేశం నిర్వహించనున్నారు.

'వందేమాతరం'పై బీజేపీ తీర్మానం

ఇదే సమయంలో, 'వందేమాతరం' గౌరవాన్ని, చారిత్రక వారసత్వాన్ని కాపాడతామంటూ బీజేపీ శనివారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 1937 నాటి తీర్మానానికి కట్టుబడి, జాతీయ గీతంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. మతపరమైన ఒత్తిళ్లు, రాజకీయ బుజ్జగింపులు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వందేమాతరాన్ని కుదించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. వందేమాతరం చరిత్ర, ప్రాముఖ్యతపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించింది.

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

విద్యా రంగంలో ఉన్న అవకాశాలను సీఎం బృందం వారికి వివరించింది. అంతకుముందు రేవంత్ రెడ్డి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ ప్రతినిధులతో సమావేశమై విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర భాగస్వామ్య అవకాశాలపై చర్చించింది. హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా కోర్సులను, పరిశోధనా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం కోరారు. ప్రపంచస్థాయి అత్యుత్తమ విద్యాసంస్థలకు హైదరాబాద్ ప్రధాన గమ్యస్థానంగా మారుతోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ పర్యటనలో భాగంగా కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌కు చెందిన ప్రొఫెసర్లు జయదీప్ ప్రభు, వెంకట శిరీష్ గండికోట.. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విజ్ఞాన కేంద్రంగా (గ్లోబల్ నాలెడ్జ్ హబ్) తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ విద్యాసంస్థలను ఆహ్వానించారు.

# అపెక్స్ 2036 ద్వారా 2036 ఒలింపిక్స్‌కు క్రీడాకారులను సిద్ధం చేస్తాం

మొదటి పేజి తరువాయి

విశాఖ కేంద్రంగా 'బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్'ను ఏర్పాటు చేయాలని ఆయన కీలక ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక సమావేశాలకు విశాఖ నగరం వేదిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశాఖ నగరం ప్రాముఖ్యతను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "సిటీ ఆఫ్ డెస్టినీ"గా పేరుగాంచిన విశాఖపట్నం, భారత తూర్పు తీరానికి ఒక ఆభరణం వంటిదని అభివర్ణించారు. తూర్పు కనుమలు, బంగాళాఖాతం కలిసే ఈ ప్రాంతంలో ప్రకృతి అందాలు, ఆర్థిక అభివృద్ధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ, ప్రతిభా రంగాల్లో వరుసగా రెండో ఏడాది దేశంలోనే 'నంబర్‌వన్ సిటీ ఆన్ ద రైజ్'గా విశాఖ గుర్తింపు పొందిందని, మహిళలకు అత్యంత సురక్షితమైన నగరాల్లో ఒకటిగా నిలిచిందని గుర్తుచేశారు. వ్యూహాత్మక మారిటైమ్ గేట్‌వేగా, టెక్నాలజీ-ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతున్న విశాఖ, నూతన భారతదేశ స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.

క్రీడలతో ఆరోగ్యం, ఆర్థిక ప్రగతి




సాంకేతికత ఆధారిత జీవనశైలి వల్ల యువతలో ఒత్తిడి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, దీనిని అధిగమించేందుకు క్రీడలు, యోగా, ధ్యానం ఎంతగానో దోహదపడతాయని సూచించారు. క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, అవి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవన విధానానికి నిదర్శనమని అన్నారు. ఆరోగ్యవంతమైన పౌరులతోనే బలమైన సమాజం, ఉత్పాదక శక్తి కలిగిన దేశం నిర్మితమవుతుందని పేర్కొన్నారు. క్రీడలు అథ్లెట్లు, కోచ్‌లు, ఈవెంట్ మేనేజర్లకు ఉపాధి కల్పించడమే కాకుండా, స్పోర్ట్స్ టూరిజం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని వివరించారు.

ఏపీలో క్రీడారంగ అభివృద్ధికి బృహత్ ప్రణాళికలు

రాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికలను చంద్రబాబు వివరించారు. 'అపెక్స్ 2036' కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులను గుర్తించి, 2036 ఒలింపిక్స్‌తో పాటు ఇతర అంతర్జాతీయ పోటీలకు శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇందులో భాగంగా 28 జిల్లాల్లో 56 రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూళ్లను ఏర్పాటు చేసి, వాటిని రాష్ట్రస్థాయి అకాడమీలతో అనుసంధానిస్తామని చెప్పారు. అమరావతిలో 'స్పోర్ట్స్ సిటీ'ని, నెల్లూరులో క్రీడా ఉపకరణాల తయారీ హబ్‌ను, విశాఖను అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్స్ కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ బృహత్ ప్రణాళికలో భాగస్వాములు కావాలని, క్రీడా ఉపకరణాల తయారీ, శిక్షణ, స్పోర్ట్స్ టూరిజం వంటి రంగాల్లో కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలను ఆయన ఆహ్వానించారు. భవిష్యత్ ఛాంపియన్లను తయారు చేయడమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా..
# టీచర్లలో టీచర్ గా..!

మొదటి పేజి తరువాయి

ఉపాధ్యాయులతో మమేకమవుతున్నారు. వారిలో ఒకరిగా కలిసిపోయి, సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే పరిష్కారాలకు చొరవ చూపుతున్నారు. "ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్" రూపకల్పనే లక్ష్యంగా ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం విద్యావర్గాల్లో కొత్త ఆశలు రేపుతోంది. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ సంస్థ సహకారంతో ఆధునీకరించిన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. గతంలో తాను ఈ పాఠశాలను సందర్శించినప్పుడు క్రీడా మైదానం మోకాలి లోతు నీటిలో ఉండటాన్ని గమనించారు. విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకుని, దివీస్ యాజమాన్యంతో మాట్లాడి అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలను అభివృద్ధి చేసేలా ఒప్పించారు. నేడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మారిన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆధునాతన ప్లేగ్రౌండ్‌ను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ప్రసంగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు మైక్ అందించి వారి అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్నారు. వారు అడిగిన సరదా ప్రశ్నలకు అంతే ఉత్సాహంగా సమాధానాలిచ్చి వారిలో ఒకరిగా కలిసిపోయారు. అనంతరం విజయనగరం పర్యటనలోనూ లోకేశ్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. దాసన్నపేట బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అక్కడ ఉపాధ్యాయులకు కెమిస్ట్రీపై పునశ్చరణ తరగతులు జరుగుతుండగా, వారికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా నిశ్శబ్దంగా వెళ్లి ఉపాధ్యాయుల మధ్య కూర్చున్నారు. శ్రద్ధగా పాఠం వింటూనే, విరామ సమయంలో వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై తక్షణమే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషించారు. మంత్రి హోదాను పక్కనపెట్టి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు లోకేశ్ అనుసరిస్తున్న ఈ ఆచరణాత్మక విధానంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

## అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు
# ఆకర్షణీయ కేంద్రంగా మారింది

మొదటి పేజి తరువాయి

ఒక 'ఆయస్కాంతం'లా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా జెన్-జీ యువత సరికొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందని ప్రశంసించారు. ఆదివారం ప్రధాని మోదీ తన ప్రసంగాలతో కూడిన ఒక వీడియోను పంచుకున్నారు. "అయోధ్యలో నేను చెప్పినట్లుగా ఇది ఒక కొత్త మార్పునకు నాంది. ఈ కొత్త శకంలో, ప్రపంచ క్రమంలో భారత్ తన అంతరిక్ష ఉనికిని స్థిరంగా విస్తరిస్తోంది. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న మన సంకల్పంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు. దేశ యువతను కొనియాడుతూ "ఈ రోజు మన జెన్-జీ ఇంజనీర్లు, డిజైనర్లు, కోడర్లు, శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తున్నారు. ప్రొపల్షన్ సిస్టమ్స్ నుంచి శాటిలైట్ ప్లాట్‌ఫారమ్‌ల వరకు, మన యువత గతంలో ఊహించని రంగాలలో పనిచేస్తోంది" అని అన్నారు. ఇస్రో విజయాలు ఎంతోమంది పిల్లలకు శాస్త్రవేత్తలు కావాలనే స్ఫూర్తిని ఇస్తున్నాయని చెప్పారు. 2023లో ఇదే రోజున చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది "వికసిత భారత్ దిశగా: ఆవిష్కరణ, సహకారం, ప్రపంచ అంతరిక్ష నాయకత్వం" అనే థీమ్‌తో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ, దేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆవిష్కరణలు, భాగస్వామ్యాలు ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

# రేవంత్‌కు క్షమాపణ చెప్పాల్సిందే

మొదటి పేజి తరువాయి

బహిరంగంగా క్షమాపణ చెప్పాలని 20 మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులతో సీఎంపై విమర్శలు చేయించడం సంస్కార హీనమని, కూతురి వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని సురేఖ చెప్పడం కేవలం బుకాయింపు మాత్రమేనని వారు విమర్శించారు. ఇటీవల గీసుకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సుస్మిత మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డితో పాటు పార్టీ నాయకత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై టీపీసీసీ క్రమశిక్షణ సంఘం మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనికి సురేఖ వివరణ ఇస్తూ, తన కూతురి వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని, వాటికి రాజకీయంగా తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. తనపై జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని కోరారు. అయితే, సురేఖ వివరణపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ శాసనసభా పక్షం వేదికగా సమావేశమై, సురేఖపై మూకుమ్మడిగా విరుచుకుపడ్డారు. పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా మాట్లాడటం సరికాదని, సురేఖ వెంటనే తన కుమార్తె వ్యాఖ్యలను ఖండించి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని డిమాండ్ చేశారు. సీనియర్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా స్పందించారు. సుస్మిత వ్యాఖ్యలు పార్టీ నిబంధనలను అతిక్రమించాయని, దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మల్లు రవి కూడా సుస్మిత వ్యాఖ్యలు అనుచితమని, మంత్రిగా ఉన్న సురేఖ వాటిని ఖండించకపోవడం తప్పని అన్నారు. శనివారం సమావేశమైన క్రమశిక్షణ కమిటీ.. సురేఖ వివరణ, వీడియో ఫుటేజీలను పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోకుండా మరిన్ని సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది.

## గచ్చిబౌలి విషాదం.. అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం: హైడ్రా కమిషనర్




హైదరాబాద్ : హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ శనివారం ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలన్నింటినీ నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. కేవలం 50 గజాల స్వల్ప విస్తీర్ణంలో నిబంధనలకు విరుద్ధంగా ఏడంతస్తుల భవనాన్ని నిర్మించడమే కాకుండా, దానిపై అదనంగా పెంట్‌హౌస్‌ను కూడా నిర్మించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బిల్డర్ సాజిద్ నిర్మించే భవనాలన్నీ అత్యంత నాసిరకంగా ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నట్లు కమిషనర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అంజయ్య నగర్ ప్రాంతంలో ఇటువంటి అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్నాయని, కనీసం సెట్‌బ్యాక్‌లు కూడా పాటించకుండా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించారని రంగనాథ్ పేర్కొన్నారు. నాలాలను ఆక్రమించి ఇష్టారాజ్యంగా కట్టడాలు చేపట్టారని, వీటిలో అధిక శాతం ప్రస్తుతం హాస్టళ్లుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఆయా భవనాలను యజమానులు వెంటనే ఖాళీ చేయాలని ఆయన ఆదేశించారు. త్వరలోనే ఈ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన అన్ని భవనాలను కూల్చివేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్ నీ ఇష్టం!
# జగన్‌కు నారా లోకేశ్ ఐదోసారి సవాల్

అమరావతి: డీఎస్సీ నియామకాలపై చర్చకు రావాలంటూ వైసీపీ అధినేత జగన్ కు తాను ఐదోసారి సవాల్ విసురుతున్నానని, దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. "టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు, బయటకు రా!" అని లోకేశ్ తీవ్ర స్వరంతో జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఎలా పనిచేశారని ఆయన ఎద్దేవా చేశారు.

"ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్, ఇప్పుడు మేం పారదర్శకంగా భర్తీ చేసిన 16 వేల ఉద్యోగాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు అంటే కూడా ఆయనకు అవగాహన లేదు. అసెంబ్లీలో వారి ఆరోపణలకు సమాధానం చెప్పినా, బయటకు వచ్చి మళ్ళీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కష్టపడి టెట్, డీఎస్సీ రాసి ఎంపికైన ఉపాధ్యాయులను అవమానించడం మానుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. జగన్ చెప్పే అబద్ధాలను కార్యకర్తలు బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తలే పార్టీకి బలం

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారి త్యాగాల పునాదులపైనే పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. "కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది. కార్యకర్తలు నన్ను వెతుక్కుంటూ రావాల్సిన పనిలేదు. కష్టపడే వారిని నేనే వెతుక్కుంటూ వస్తాను" అని ఆయన భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను న్యాయబద్ధంగా తొలగిస్తామని, ఇప్పటికే 75 శాతం కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నీరు-చెట్టు బిల్లుల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

గత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని లోకేశ్ అన్నారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. అయితే, వైసీపీ ఎంపీ గురుమూర్తి కాగ్నిజెంట్ సంస్థకు భూ కేటాయింపును అడ్డుకోవాలని కోర్టును ఆశ్రయించడం వారి అభివృద్ధి నిరోధక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

అదితి గజపతిరాజుపై ప్రశంసలు

విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తారని లోకేశ్ ప్రశంసించారు. "అసెంబ్లీలో అదితి గారు రోజుకు మూడుసార్లైనా నా వద్దకు వచ్చి నియోజకవర్గ సమస్యల గురించే మాట్లాడతారు. జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యుసిటీ కోసం గజపతి రాజుల కుటుంబం 150 ఎకరాలు ఉచితంగా ఇవ్వడం వారి దాతృత్వానికి నిదర్శనం" అని కొనియాడారు. సీనియర్ నేత అశోక్ గజపతిరాజు గురించి మాట్లాడుతూ, "ఆయన నానో కారులో తిరిగినా, ఆయన రాజసం రోల్స్ రాయిస్ లాంటిది. గత ప్రభుత్వం ఆయనను ఎన్నో ఇబ్బందులు పెట్టింది. ఎన్ని కేసులు పెట్టినా మా నాయకులకు బలమే కానీ బలహీనత కాదు" అని వ్యాఖ్యానించారు.


రప్ప రప్ప బ్యాచ్‌కు నో ఎంట్రీ.. స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

వైసీపీ నుంచి టీడీపీలోకి రావాలనుకునే వారికి పార్టీలో స్థానం లేదని లోకేశ్ తేల్చిచెప్పారు. "రప్ప రప్ప అంటే చూస్తూ ఊరుకోం. చట్టాన్ని ఉల్లంఘిస్తే బొక్కలో వేసే బాధ్యత నాది. రెడ్ బుక్ దాని పని అది చేసుకుపోతుంది. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి ఇక్కడ హౌస్‌ఫుల్ బోర్డు పెట్టేశాం" అని హెచ్చరించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. పంచాయతీ నుంచి ఢిల్లీ వరకు కూటమి ప్రభుత్వాలు ఉంటేనే అభివృద్ధి వేగవంతం అవుతుందని, కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి అద్భుత విజయాలు సాధించాలని కోరారు. అనంతరం, సమావేశానికి హాజరైన ప్రతి కార్యకర్తతో ఆయన ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రూ.7,000 కోట్లతో కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్లు..
## తెలంగాణకు ప్రయోజనం

హైదరాబాద్: దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ. 7,000 కోట్ల వ్యయంతో ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి (పీఎన్‌జీఆర్‌బీ) ఆమోదం తెలిపింది. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి గణనీయమైన లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ రంగ సంస్థ గెయిల్ (ఇండియా) లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్లను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ వరకు 556 కిలోమీటర్ల పొడవైన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనితో పాటు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ వరకు (611 కి.మీ.), మహారాష్ట్రలోని శిక్రాపూర్ నుంచి కర్ణాటక, గోవాలోని హుబ్లీ వరకు (633 కి.మీ.) మరో రెండు ప్రధాన మార్గాలను కూడా నిర్మించనున్నారు. ఈ పైప్‌లైన్లు తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల గుండా వెళతాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే దేశంలోని మొత్తం ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ ప్రస్తుతం ఉన్న 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు విస్తరిస్తుంది. పైప్‌లైన్ల ద్వారా గ్యాస్ సరఫరాను పెంచడం వల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, రహదారులపై ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాల ముప్పు కూడా గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## జపాన్‌లో మళ్లీ భూకంపం.. వణికిన రాజధాని టోక్యో



ఢిల్లీ: జపాన్‌లో వరుస భూకంపాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే మరోసారి అక్కడ భూమి కంపించింది. ఈరోజు తెల్లవారుజామున తూర్పు జపాన్‌లో సంభవించిన ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రతతో నమోదైంది. రాజధాని టోక్యోలోనూ దీని ప్రభావం స్పష్టంగా కనిపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అయితే, అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేయకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. దక్షిణ ఇబరాకి ప్రిఫెక్చర్ కేంద్రంగా, భూమికి సుమారు 70 నుంచి 78 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) వెల్లడించింది. దీని తీవ్రతను జేఎంఏ 5.9గా నమోదు చేయగా, యూఎస్ జియోలాజికల్ సర్వే, జర్మన్ జీఎఫ్‌జడ్ సంస్థలు 5.8గా పేర్కొన్నాయి. భూకంప ప్రకంపనల ధాటికి భవనాలు బలంగా ఊగిపోయాయి. ఈ ఘటనలో ఇబరాకి, చిబా, సైతామా ప్రిఫెక్చర్‌లలో పలువురు గాయపడినట్లు తెలిసింది. భూకంపం కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. టోక్యో-నరిటా విమానాశ్రయం మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఈశాన్య ప్రాంతాలకు వెళ్లే కొన్ని లోకల్ రైళ్ల రాకపోకల్లో జాప్యం జరిగింది. ఈ ఘటనపై ప్రధాని సనాయ్ తకైచి తక్షణమే స్పందించారు. నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు. గత నెలలో క్యుషులోని కుమామోటోలో 7.1 తీవ్రతతో సంభవించిన శక్తివంతమైన భూకంపం పెను విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో 38 మంది మరణించగా, 360 మందికి పైగా గాయపడ్డారు. అలాగే వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
www.arunaprabha.com

## సంపాదకీయం

# అసమానతలు పెరుగుతున్న ప్రపంచం.. ఇది అభివృద్ధేనా?

'సమాజం ఎంత అభివృద్ధి చెందితే, అసమానత అంత తగ్గాలి' అనేది సాధారణ అంచనా. కానీ 21వ శతాబ్దపు ప్రపంచ వాస్తవం దీనికి విరుద్ధంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అపూర్వంగా విస్త రించినప్పటికీ ఆదాయం, సంపద, అవకాశాలు, సాంకేతికత, రాజకీయ ప్రభావం ఇలా అన్ని రంగాల్లోనూ ధనికులు, పేదల మధ్య అంతరం విస్తరిస్తోంది. ఈ అసమానత కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఇది సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య స్థిరత్వం, మానవ గౌరవంతో ముడిపడిన మౌలిక సమస్య.. ఈ సమస్యలు తీరాలంటే ప్రపంచానికి మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం.. ప్రపంచ అసమానత తీవ్రతను గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం, ప్రపంచ జనాభాలోని 10 శాతం మంది, మొత్తం సంపదలో దాదాపు మూడు వంతులు కలిగి ఉన్నారు.. దిగువ 50 శాతం ప్రజల వద్ద స్వల్ప సంపద మాత్రమే ఉంది. ఇది మార్కెట్ శక్తుల సహజ ఫలితంగా కాకుండా, మూలధన ఆధారిత వ్యవస్థలు శ్రమ ఆధారిత ఆదాయాన్ని మించి వేగంగా పెరు గుతున్నదానికి సంకేతం.

ప్రపంచ స్థాయి అసమానత..

థామస్ పికెట్టి పేర్కొన్నట్లుగా, మూలధన లాభాల వృద్ధి రేటు, ఆర్థిక వృద్ధి కంటే ఎక్కువగా ఉన్నంత కాలం అసమానత పెరుగుతూనే ఉంటుంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో మూలధనం ప్రధాన శక్తిగా మారింది. భూమి, ఆస్తులు, పెట్టుబడులు కలిగినవారు తమ సంపదను తరతరాలుగా పెంచుకుంటున్నారు. ఇక ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం వంటివి అధిక నైపుణ్యం ఉన్నవారికి లాభం చేకూర్చగా, తక్కువ నైపుణ్యం ఉన్న కార్మికులను వ్యవస్థ నుంచి బయటకు నెట్టేస్తోంది. అనేక దేశాల్లో పన్ను విధానాలు అసమానతను తగ్గించడంలో విఫలమవుతున్నాయి. వినియోగ పన్నులు పేదల ఆదాయాన్ని కుదించగా, మూలధన లాభాలకు ఇచ్చే రాయితీలు ధనికులను మరింత బలపరుస్తున్నాయి. విద్య, ఆరోగ్యం వంటి మానవ మూలధన రంగాల్లో పెట్టుబడి లోపం సామాజిక అభివృద్ధిని పరిమితం చేస్తోంది.

పేదరికం చారిత్రక మూలాలు..

పేదరికం చరిత్ర మానవ నాగరికత చరిత్రతో సమానంగా ఉండేంత పురాతనమైంది. వ్యవసాయం ప్రారంభమైన తర్వాత భూమి యాజమాన్యం కొద్దిమందిలోనే కేంద్రీకృతమైంది. సామంత విధానం, బానిస వ్యవస్థలు శ్రమ దోపిడీని వ్యవస్థీకృతం చేశాయి. పరిశ్రమల విప్లవం తరువాత ఉత్పత్తి పెరిగినా, లాభాలు మూలధన యజమానులకే చేరాయి. ఇక వలస పాలన దేశాల్లో స్థానిక ఆర్థిక వ్యవస్థలను నాశనం చేసి దీర్ఘకాలిక పేదరికానికి బీజం వేసింది. ఈ చారిత్రక కారణాలన్నీ కలిసి పేదరికాన్ని ఒక తాత్కాలిక సమస్యగా కాకుండా, వ్యవస్థాత్మక సమస్యగా మార్చాయి. పేదలు పేదరికం నుంచి బయటపడలేకపోవడానికి ప్రధాన కారణం అవకాశాలు లేకపోవడం. పేద కుటుంబాల్లో పుట్టినవారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక భద్రత లభించదు.. ఫలితంగా వారు తక్కువ ఆదాయ ఉపాధుల్లోనే పరిమితమవుతారు.. ఇది తరతరాలుగా కొనసాగుతూ 'పేదరిక చక్రం'గా మారుతుంది. కులం, లింగం, ప్రాంతీయ వివక్షలు ఈ పరిస్థితిని మరింత బలపరుస్తున్నాయి. అనధికార రంగాల్లో పనిచేసే కోట్లాది మంది భీమా, పెన్షన్ వంటి రక్షణ లేకుండా జీవిస్తున్నారు. అప్పుల ఉచ్చు కూడా పేదరికం నుంచి బయటపడే మార్గాన్ని మూసేస్తోంది.

పరిష్కార మార్గాలు..


భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందింది. తీవ్రమైన పేదరికం తగ్గిన ప్పటికీ, గ్రామీణ, పట్టణ విభజన, వ్యవసాయంపై అధిక ఆధారపడటం, విద్యా నాణ్యతలో వ్యత్యాసాలు ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి హామీ పథకాలు, సంక్షేమ పథకాలు, ఆహార భద్రత పథకాల ద్వారా పేద రికాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచంలోని కొన్ని దేశాలు అసమానతను సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి. నార్డిక్ దేశాలు అధిక పన్నులు వసూలు చేసి, ఉచిత విద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ సమాన అవకాశాలను కల్పి స్తున్నాయి. బ్రెజిల్ వంటి దేశాలు పేద కుటుంబాలకు షరతు లతో నగదు సహాయం అందిస్తూ మానవ మూలధనాన్ని బలపరిచాయి. ఈ అనుభవాలు నేర్పేది ఏమిటంటే, మార్కెట్ వృద్ధితో పాటు బలమైన ప్రభుత్వ జోక్యం అవసరం. ప్రగతిశీల పన్నులు, సామాజిక భద్రత, మానవ మూలధనంలో పెట్టుబడి ఇవన్నీ కలిసి పనిచేయాలి.

ఇది నిజమైన అభివృద్ధి కాదు..

ప్రపంచంలో పేదరికం తగ్గాలంటే మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం. పెరుగుతున్న అసమానత ఆధునిక ప్రపంచానికి అతిపెద్ద ముప్పుల్లో ఒకటి.. ఇది కేవలం ఆర్థిక గణాంకాల సమస్య కాదు.. ఇది సామాజిక స్థిరత్వం, ప్రజాస్వామ్య విశ్వసనీయత, మానవ గౌరవానికి సంబంధించిన సమస్య. సరైన పన్ను విధానం, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విస్తృత ఉపాధి అవకాశాలు, సమర్థవంతమైన సంక్షేమ వ్యవస్థలు అమలైతే అసమానతను తగ్గించవచ్చు. అభివృద్ధి కొద్దిమందికి మాత్రమే పరిమితమైతే అది నిజమైన అభివృద్ధి కాదు. సమానత్వం, న్యాయం, అవకాశాల సమాన పంపిణీతో కూడిన వృద్ధే సుస్థిరమైన అభివృద్ధి. అదే 21వ శతాబ్దపు నిజమైన విజయం.

# సహజ గుణం

తెలుగులో ఇటీవల అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకం 'అమ్మ డైరీలో కొన్ని పేజీలు'. దీనికంటే ముందు 'నా ఇష్టం', 'విజయానికి ఐదు మెట్లు' లాంటివి బెస్ట్ సెల్లర్స్. అత్యధిక పునర్ముద్రణలు పొందినవాటిల్లో 'మహాప్రస్థానం', 'వేయి పడగలు' లాంటివి ఉంటాయి. పోటీ పరీక్షలకు చదవాల్సి వచ్చేవో, ఉపవాచకాలుగా నిర్దేశించినవో కూడా మంచి అమ్మకాలే సాధిస్తాయి. కానీ ఇవన్నీ మినహాయింపులు మాత్రమే. సాధారణంగా తెలుగు సాహిత్యంలో బాగా అమ్ముడైన పుస్తకాలంటే వేసిన వెయ్యి కాపీలు మిగలకుండా పోయినవే! ఇప్పుడా వెయ్యీ లేకుండా ఐదొందలు, మూడొందలు, ఆఖరికి వంద కాపీలు ముద్రించుకునే అవకాశం వచ్చింది. లక్ష కాపీలు అమ్ముడుపోవడం అనేది ఏ తెలుగు రచయితైనా కనే పగటి కల మాత్రమే. నిజంగానే లక్ష కాపీలు అమ్ముడైనా ఆ రచయితను మొత్తం తెలుగు జనాభాలో ఎంతమంది చదివినట్టు? సుమారు 0.1 శాతం! ఇలాంటి లెక్కల్నే ఆంగ్ల రచయితలకు అన్వయిస్తూ, "మీ పుస్తకాన్ని ఎవరూ చదవరు. ఇది అవమానించడం కాదు. ఇది లెక్కలపరమైన వాస్తవం" అంటారు పబ్లిషర్ స్టీఫెన్ స్పార్క్స్. ఆయన ప్రకారం, ఏ రచయిత వ్యాప్తి అయినా నామమాత్రమే. అందుకే గొప్పగా రాసివుండీ ఎవరూ చదవని రచయితల గురించి 'రైటర్స్ నో వన్ రీడ్స్' పేరుతో టంబ్లర్ పేజీ నడుపుతున్నాడు విల్ షోఫీల్డ్. ఈ రచయితలు గొప్ప రచయితలయ్యింది వాళ్ల అమ్మకాల వల్ల కాదు, వాళ్లది ఎంత ఒరిజినల్ రైటింగ్ అన్నదాన్నిబట్టి! "మరిచిపోయిన, నిర్లక్ష్యానికి గురైన, వదిలివేయబడిన, మరుగున పడిన, తక్కువగా అనువదింపబడిన రచయితలను వెలుగులోకి తేవడం..." అని షోఫీల్డ్ చెప్పింది తెలుగులోనూ చాలామంది రచయితలకు వర్తిస్తుంది. 'మహా వేధ' నవల రాసిన చివుకుల పురుషోత్తంను ఎవరైనా తలుచుకుంటున్నారా? కథకుడు అల్లం శేషగిరిరావుకు.. స్థాయికి తగిన గుర్తింపు ఉందా? తొలితరం యాక్టివిస్టు--రచయిత్రి కనుపర్తి వరలక్ష్మమ్మకు ఎన్ని విగ్రహాలు పెట్టారు? దళిత ఉనికితో కాకుండా నాగప్పగారి సుందర్రాజును గుర్తుచేసుకోవడం జరుగుతోందా? 'చెంఘిజ్‌ఖాన్'ను తెలుగు నేల మీద నిలబెట్టిన తెన్నేటి సూరికి ఎవరైనా హారతులు పడుతున్నారా? గుర్తింపు ఉన్న రచయితలు అనుకునేవాళ్లకు కూడా పెద్దలెక్కల్లో ఏ గుర్తింపూ లేనట్టే! ఇక అచ్చుకే 'నోచుకొని' రచయితల సంగతి? ప్రపంచ వ్యాప్తంగా విస్మరించలేని రచయిత అయిన ఫ్రాంజ్ కాఫ్కా రచనలు అతడు బతికివుండగా పెద్దగా అచ్చుకాలేదు. ఎమిలీ డికిన్సన్ కవిత్వమూ అంతే. 'నువ్వు లేని అద్దం' నవల ద్వారా కొత్త ఆసక్తికి కారణమైన చిత్రకొండ గంగాధర్ పుస్తకాలేవీ అతడు తన నలభైల్లో ఆత్మహత్య చేసుకోవడానికి ముందు అచ్చుకాలేదు. మరి చదువుతారన్న గట్టి హామీ లేనప్పుడు కూడా రచయితలు ఎందుకు రాస్తున్నారు? వాళ్లను నడిపించే ఆ జీవలక్షణం ఏమిటి? "నా రచనకు ఆరంభ బిందువు ఎల్లప్పుడూ ఒక పక్షపాతం, ఒక అన్యాయ భావనే... నేను రాస్తాను-- ఎందుకంటే బయటపెట్టవలసిన ఏదో అబద్ధం ఉంటుంది, చూపించ వలసిన ఏదో నిజం ఉంటుంది" అంటాడు జార్జ్ ఆర్వెల్. "ప్రతి వ్యక్తి ఆత్మ తాలూకు వైశిష్ట్యాన్ని స్పష్టంగా చూపించటం నవలాకారుడి బాధ్యత అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అంటాడు హరూకీ మురకామి. "రచన నా శరీరానికి పొడిగింపు" అంటారు నటాలీ డయాజ్. "మనిషిగా ఉండే ఒక పార్శ్వాన్ని చూపించడం" కోసం రాస్తానంటాడు కజువో ఇషిగురో. కీర్తి కోసం అని విలియమ్ ఫాక్‌నర్ బోల్డుగా చెప్పేయొచ్చు; నాలుగు డబ్బుల కోసం అని ఇంకో రచయిత ఒప్పేసుకోవచ్చు. కానీ ప్రతి రచయితకూ భిన్న కారణం ఉంటుంది. అసలు ఏ కారణమూ ఉండకపోవచ్చు. 'సౌరభములేల చిమ్ము పుష్పవ్రజంబు? చంద్రికలనేల వెదజల్లు చందమామ? ఏల సలిలంబు పారు? గాడ్పేల విసరు? ఏల నా హృదయంబు ప్రేమించు నిన్ను?' అని కృష్ణశాస్త్రి అన్నట్టుగా-- రాయడం అనేది రచయిత సహజ లక్షణం. వాళ్లు రాయగలుగుతారు కాబట్టి రాస్తారు. రాయకుండా ఉండలేరు గనుక రాస్తారు. లోకం మీది ప్రేమతో దాన్ని జనానికి కానుక చేస్తారు.



# సాహసోపేతమేగానీ...

సహనం, ఓర్పు, సంయమనం, ప్రయామం, నిగ్రహం... ఎదుటివారు ఎంతగా రెచ్చ గొడుతున్నా మాట తూలకుండా ప్రశాంతంగా ఉండే స్థితిని చెప్పటానికి ఇలా బోలెడు పదాలున్నాయి. కనీసం ఆర్నెల్లుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిపోయినట్టేనని తరచు చెబుతూవచ్చారు. అందుకు మన దేశంనుంచి ఆశాజనకమైన స్పందన రానప్పుడల్లా రెచ్చిపోయి మాట్లాడారు. పాకిస్తాన్ పౌర, సైనిక అధినేతల్ని నెత్తినెక్కించుకుని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. జమ్మూ--కశ్మీర్ భౌగోళిక చిత్రపటాన్ని పాకిస్తాన్ సంబరపడేలా మార్చేశారు. ఎన్ని చేసినా మన ప్రభుత్వం మౌనంగా ఉండిపోవటం, లేదా ఆచితూచి మాట్లాడటం పనికొచ్చినట్టుంది. ఎట్టకేలకు మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి భారత--అమెరికాల మధ్య ఒక అవగాహన కుదిరిందని మొన్న శనివారం అధికారికంగా ఉమ్మడి ప్రకటన వెలువడింది. అందుకు సంబంధించిన ఒక అమరిక (ఫ్రేమ్‌వర్క్) కూడా రూపొందింది. అంతే... వెనువెంటనే 25 శాతం అదనపు సుంకాలు రద్దయ్యాయి. ఇకపై సుంకాలు 18 శాతానికి మాత్రమే పరిమితమవుతాయని అమెరికా ప్రకటించింది. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితి అలముకున్న తరుణంలో మన దేశం ఈ మాదిరి ఒప్పందానికి సంసిద్ధం కావటం ఒక సాహసోపేతమైన చర్య. అయితే 'ఇల్లలకగానే పండగ కాద'న్నట్టు ఈ ఒప్పందం వాస్తవ రూపం దాల్చేవరకూ ఒకింత ఉత్కంఠ, సంశయం తప్పవు. అటు తర్వాత కూడా దిన దిన గండం ఉండనే ఉంటుంది. అక్కడున్నది ట్రంప్ గనుకే ఈ సమస్య. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు గమనిస్తే ఇది తెలుస్తుంది. 'భారత్ ఇకపై రష్యా నుంచి చమురు కొనడం ఆపేసి, ఆ ఉత్పత్తులను అమెరికా నుంచే కొంటుందని ఆశిస్తున్నామ'ని అందులో ఉంది. భారత-- రష్యా చమురు వాణిజ్యంపై తమ నిఘా ఉంటుందని కూడా అంటున్నది. ఈ విషయంలో మన దేశం అధికారికంగా ఏమీ చెప్పలేదు. ఉమ్మడి ప్రకటనలోనూ ఆ ప్రస్తావ-నలేదు. కానీ జాతీయ ఇంధన ప్రయోజనాలే మన గీటురాయి అని గతంలో మోదీ అన్నారు. మన వ్యవసాయ, పాడి రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టే ప్రశ్నే లేదని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ చెబుతున్నారు. అలాగే అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు సుంకాలు తగ్గించబోమంటున్నారు. అయితే ఉమ్మడి ప్రకటనలో అమెరికాకు సంబంధించిన అన్ని పారిశ్రామిక సరుకులు, విస్తృతశ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపు లేదా రద్దు చేయటానికి భారత్ అంగీకరించిందని ఉంది. ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. లేనట్టయితే భారత్ వెనక్కి తగ్గిందని ట్రంప్ యాగీ చేయటంతోపాటు, అదనపు సుంకాలకు సాకుగా ఉపయోగించుకుంటారు. ప్రస్తుత భారత-- అమెరికా వాణిజ్యం 13,000 కోట్ల డాలర్ల మేర ఉంది. ఇందులో అమెరికాకు మన ఎగుమతులు 8,500 కోట్ల డాలర్ల వరకూ ఉంటే, అమెరికా నుంచి దిగుమతులు 4,500 కోట్ల డాలర్ల వరకూ ఉన్నాయి. అంటే మనం 4,000 కోట్ల డాలర్ల వాణిజ్య మిగులులో ఉన్నాం. దీన్ని మార్చాలన్నదే ట్రంప్ తాపత్రయం. అందుకే వచ్చే అయిదేళ్లలో అమెరికా నుంచి 50,000 కోట్ల డాలర్ల విలువైన దిగుమతులుండేలా ఒప్పందం నిర్దేశిస్తోంది. ఇంధనం ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు,సాంకేతిక ఉత్పత్తులు, అరుదైన లోహాల వంటివి ఉంటాయంటున్నారు. అంటే ఆ దేశంనుంచి ఏటా అదనంగా వందకోట్ల డాలర్ల అదనపు ఉత్పత్తులు వస్తాయి. అప్పుడు మన వాణిజ్య మిగులు ఆవిరై, లోటులో పడుతుంది. దీన్ని ఏ విధంగా సర్దుబాటు చేస్తారు కార్మికుల అవసరం ఎక్కువుండే మన ఉత్పత్తులకు ఒప్పందం వల్ల భారీ ప్రయోజనం కలిగే అవకాశమైతే ఉంటుంది. ఆ రకంగా దేశంలో ఉపాధి అవకాశాలు మెరుగవు తాయి. ఇక జన్యుమార్పిడి ఆహారం అనారోగ్యహేతువని, ఆ విత్తనాల వల్ల దిగుబడి భారీగా వచ్చినా, అవి వాడిన పంటపొలాల్లో భవిష్యత్తులో దేశీయ విత్తనాలు మొలకెత్తే అవకాశం ఉండదని గతంలో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఆ విషయంలో సందేహాలన్నీ నివృత్తి చేయాలి. అలాగే తుది ఒప్పందం సమయానికి అవసరమైన మార్పులు, చేర్పులకు ఇరుపక్షాలూ సిద్ధపడే షరతుపైనే ఏ ఒప్పందంపైనైనా సంతకం చేయాలి.



# వన్య ప్రాణుల వలస

ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన ఇళ్ల గడప వరకూ వచ్చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అడవులను నరికివేయడం, ఖనిజాల వెలికితీత పేరుతో బడా కార్పొరేట్లకు భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ సంఘర్షణ. వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అడవి ప్రదేశం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్క. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి అందరికి తప్పనిసరి, కానీ ఇది మనందరి ఆస్తి కాదు' అంటారు గాంధీజీ. కానీ, మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ... విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. తాజాగా తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు ఆరు రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం... మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల వేగవంతమైన క్షీణతకు దారితీస్తోంది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. 'ఒక ఆకు పడిపోతే ఆ మొక్క నొప్పి పడదా?' అంటారు రామకృష్ణ పరమహంస. అలాగే, ఒక చెట్టు పడిపోయినా ప్రకృతి నొప్పి పడుతుంది. ఇప్పుడు దేశానికి కావాల్సింది సానుభూతి కాదు- అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం. 'ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడాలి' అంటారు పర్యావరణవేత్త రఘుచంద్రన్. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు... బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా... అధికారులకు తెలియజేయాలి. గ్రామాల్లో అవేర్‌నెస్ క్యాంపెయిన్లు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం...అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి.



## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



ధర్మవరం, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్)పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు ప్రకాశం పంతులని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో 220 మందికి చికిత్స



ధర్మవరం, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్)పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని క్యాంపు చైర్మన్, కోశాధికారి దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. పట్టణంలోని తొగట వీధిలో శ్రీ శాంత కళాచౌడేశ్వరి దేవాలయ ఆవరణలో 126వ ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. శిబిరంలో 220 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. దాతల సహకారంతో గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వెంకటేశులు తెలిపారు. డాక్టర్లు వివేక్ కుళ్లాయప్ప, విట్టల్, జైదీప్ నేత, సతీష్ కుమార్, పావని, వినయ్ వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు బి.వెంకటరమణ, కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాస్కెట్‌బాల్ జట్లకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక



ధర్మవరం, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్)తిరుపతిలో ఆగస్టు 24 నుంచి 27 వరకు జరిగే 'అమరావతి--2026' రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు శ్రీ సత్యసాయి జిల్లా బాల, బాలికల జట్లలో ధర్మవరం క్రీడాకారులు 12 మంది ఎంపికయ్యారు. బాలుర విభాగంలో లక్ష్మీ నరసింహ, కార్తీక్ నాయక్, గౌతమ్, కుమార్, ఆసిఫ్, అశోక్, షేక్ సైఫ్, బాలికల విభాగంలో యశస్విని, అలేఖ్య, వైష్ణవి, మన్విత, ప్రియదీప్తి ఎంపికయ్యారు. ఆగస్టు 5న ధర్మవరంలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ కనబరిచి జిల్లా జట్లకు ఎంపికైనట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి ధర్మవరానికి పేరు తీసుకురావాలని అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా ఆకాంక్షించారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి



ధర్మవరం, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్)వాహనదారులు తప్పనిసరిగా వాహన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ధ్రువపత్రాలు కలిగి ఉండాలని రూరల్ ఎస్సై రాజశేఖర్ సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. పత్రాలు లేని వాహనాలను గుర్తించి నిబంధనల మేరకు జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూ.10 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై స్పష్టం చేశారు.

## గణేశ ఉత్సవ సమితి జిల్లా గౌరవాధ్యక్షుడిగా మంత్రి సత్యకుమార్



పెనుకొండ, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్)పెనుకొండలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ గణేశ ఉత్సవ సమితి శ్రీ సత్యసాయి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, కార్యదర్శి గోరంట్ల రమణ, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాల్సిన అవసరంపై చర్చించారు. హిందూపురం, కదిరి ప్రాంతాల్లోని సమస్యలను జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గణేశ ఉత్సవ సమితి శ్రీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షుడిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను నియమించారు. సమావేశంలో జిల్లా నాయకులు, వివిధ ప్రాంతాల గణేశ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు ముసాయిదా ప్రచురణ



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ):గూడూరు పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కేంద్రం లో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఈ సందర్భంగా గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టి లో ఉంచుకొని మండల పరిధిలోని 19 పంచాయతీల్లో 168 పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ప్రతి గ్రామ సచివాలయం కార్యాలయం నందు ముసాయిదా జాబితాను ప్రచురించామన్నారు. ఈనెల 26 వ తేదీ లోపు అభ్యంతరాలు తెలపాలన్నారు . అనంతరం జాబితాను జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మోహన్, మస్తానయ్య , తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ): గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ నందు గల ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో చల్లా ఉషారాణి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చన భాస్కర్ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో, ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో 50 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలు , ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ... "మన సంపాదనలో కొంత భాగాన్ని సమాజ శ్రేయస్సు కోసం, నిరుపేదల ఆకలి తీర్చడం కోసం కేటాయించినప్పుడే జీవితానికి అసలైన అర్థం లభిస్తుందన్నారు. కీర్తిశేషులు ఉషారాణి వర్ధంతిని పురస్కరించుకుని అర్చన భాస్కర్ కుటుంబ సభ్యులు చేసిన ఈ సాయం ఇతరులకు ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు, టీచర్ మాముదూరు రాదయ్య , వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, కె .ఆర్.ఎం, పోతిరెడ్డి పెంచలయ్య, కృష్ణారెడ్డి సంచి ముని ప్రసాద్, వాకాటి శ్రీనివాసులు, మాముదూరు వెంకట్రావు విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పరిశుభ్రతకు ప్రాధాన్యం

ధర్మవరం;; ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ సుంకారపు నరసింహులు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిని పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరిశుభ్రతపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా 100 మంది రోగులకు తలదిండ్లు పంపిణీ చేశారు. నూతన రోగుల నమోదు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఆసుపత్రిలో మార్పులపై రోగులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తిపేంద్ర నాయక్ పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి



ధర్మవరం, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్)18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ దేవరాజ్ సూచించారు. ఓటు ప్రతి పౌరుడి హక్కు అని, దాని ద్వారా ప్రజాస్వామ్యంలో తమకు నచ్చిన ప్రజాప్రతినిధిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన వారు బీఎల్ఓలను సంప్రదించి ఫారం--6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలో 18 ఏళ్లు నిండిన వారిని గుర్తించి ఓటరు జాబితాలో నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పరిశుభ్రతకు ప్రాధాన్యం



ధర్మవరం, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ సుంకారపు నరసింహులు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిని పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరిశుభ్రతపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా 100 మంది రోగులకు తలదిండ్లు పంపిణీ చేశారు. నూతన రోగుల నమోదు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఆసుపత్రిలో మార్పులపై రోగులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తిపేంద్ర నాయక్ పాల్గొన్నారు.

## ఆర్డీటీ మైదానంలో హోరాహోరీ.. నాలుగు జట్లకు విజయాలు



ధర్మవరం, ఆగస్టు 23; (అరుణ ప్రభ న్యూస్)అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్--3 నాలుగో రోజు పోటీలు ఆర్డీటీ మైదానంలో ఉత్కంఠగా సాగాయి. నాలుగు మ్యాచ్‌ల్లో బిందు పిటిపి ఫ్రెండ్స్ , తారక్ జట్లు విజయం సాధించాయి. తొలి మ్యాచ్‌లో బిందు 92 పరుగుల తేడాతో సూపర్ పై గెలిచింది. శివ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. రెండో మ్యాచ్‌లో పిటిపి ఫ్రెండ్స్ 16 పరుగుల తేడాతో నాయక్ వారియర్స్‌ను ఓడించింది. పవన్ కుమార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. మూడో మ్యాచ్‌లో పూగి 59 పరుగుల తేడాతో జీఎస్ కొట్టాలాపై విజయం సాధించింది. అన్నం సాయి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. చివరి మ్యాచ్‌లో



తారక్ 81 పరుగుల తేడాతో రైల్వే స్కూల్‌పై గెలిచింది. గురు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. విజేత ఆటగాళ్లకు సీఐ జయ నాయక్, బీజేపీ నాయకులు భాస్కర్ రెడ్డి, నరేష్, సోమ్లా నాయక్ తదితరులు అవార్డులు అందజేసి అభినందించారు.

## భారీ మెజారిటీతో సాయి నగర్ కాలనీ నూతన కార్యవర్గం విజయం

వనస్థలిపురం, ఆగస్టు 23(అరుణ ప్రభ): భాగ్యలత ఫేజ్--1 పరిధిలోని సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం ఉదయం 10 గంటలకు కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. కాలనీవాసుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఎన్నికల ఫలితాల ప్రకారం ప్రెసిడెంట్‌గా చి. రామచంద్రం, వైస్ ప్రెసిడెంట్‌గా వి. రామ్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా యానాల కృష్ణా రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బి. ప్రసాద్, ట్రెజరర్‌గా ఎ. భూపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగగా, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం విజేతలను కాలనీవాసులు ఘనంగా అభినందించారు. నూతన కార్యవర్గ సభ్యులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తమపై నమ్మకం ఉంచి గెలిపించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసుల సహకారంతో సంఘ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సాయి నగర్ కాలనీ ఎన్నికలు విజయవంతంగా ముగియడంతో నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు ప్రముఖులు, కాలనీవాసులు అభినందనలు తెలియజేశారు.

## వాసవి క్లబ్ బోడుప్పల్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ

ప్రతి సంవత్సరం బంగారు మైసమ్మ ఆలయం వద్ద భక్తులకు ప్రసాద వితరణ

సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బోడుప్పల్ వాసవి క్లబ్



ఆగస్టు 23, అరుణ ప్రభ....వాసవి క్లబ్ బోడుప్పల్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో బంగారు మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపిటిసి మంద సంజీవరెడ్డి, వెంకటేష్ గుప్తా, కొత్త చక్రపాణి గౌడ్, మీసాల కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా భావంతో నిర్వహించిన ఈ ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు మానవతా విలువలను పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో బోడుప్పల్ వాసవి సంఘం ఉందని ముఖ్య అతిథిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతం.



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23 (అరుణప్రభ న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు సెలవు రోజుల్లో క్లాసులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలతో పాఠశాలలకు వ్యతిరేకంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఎల్లారెడ్డిపేట శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు ఆధారవేణి కృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులపై ర్యాంకుల సాధన పేరుతో అధిక ఒత్తిడి పెడుతూ, వారి మానసిక, శారీరక స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం సెలవు రోజున సైతం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ విశ్రాంతికి అవకాశం లేకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ విద్యాబోధన చేసే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఏబీవీపీ సహకరిస్తుందని తెలిపారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తే గుర్తింపు రద్దు చేసేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఆధారవేణి కృష్ణ, అభి, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనానికి షెడ్లు నిర్మించాలి

బోడుప్పల్లో 392వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

విద్యార్థులకు ప్రతిరోజు అల్పారము, మధ్యాహ్న భోజనం పెట్టడం అభినందనీయం

రాష్ట్ర ప్రభుత్వానికి నత్తి మైసయ్య విజ్ఞప్తి



ఆగష్టు 23,అరుణ ప్రభ... మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 392వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ విద్య, వైద్యం, కార్పొరేట్ సంస్థల గుప్పెట్లో బందీ అయినంత కాలం పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యకు దూరమవుతారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా విధానాన్ని మెరుగుపరుస్తూ, మెరుగైన మౌలిక వసతులు కనిపించాలని అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు విద్య అందుతుందని నత్తి మైసయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూరదృష్టతో ఆలోచించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూలు డ్రెస్సులు పుస్తకాలు బూట్లు ఉచితంగా అందిస్తూ,ఉత్తమ పోషక విలువలు ఉన్న అల్పాహారము, మధ్యాహ్న భోజన పథకాలను ప్రవేశ పెట్టడం అభినందనీయమని కొనియాడుతూ, కొన్ని పాఠశాలలో సరిపడ మౌలిక వసతులు లేవని, ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలు పాఠశాల ఆవరణంలోని చెట్లకు కింద, మట్టిలో కూర్చుంటున్నారని దీనికోసం ప్రభుత్వం చొరవ తీసుకొని మధ్యాహ్న భోజనానికి పాఠశాల ఆవరణంలో నిర్మించాలని ప్రభుత్వానికి నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిఐ బి శ్రీనివాస్ ,భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య , గరుగుల యాకయ్య, మైసగళ్ల బాలయ్య, వి రామకృష్ణ, చిల్ల అంజయ్య, రిపోర్టర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ?

## ఉపరాష్ట్రపతి ఈనెల 24వ తేదీన ముసునూరులో పర్యటనకు సంబంధించి భద్రత ఏర్పాట్లపై అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఏలూరు జిల్లా, ముసునూరు, ఆగస్టు 23 ) ఏలూరు/,ముసునూరు, ఆగష్టు, భారత ఉప రాష్ట్రపతి ఈనెల 24వ తేదీన ముసునూరులో పర్యటనకు సంబంధించి భద్రత ఏర్పాట్లపై ఉపరాష్ట్రపతి భద్రతా అధికారులు, ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి,జి. అశోక్ కుమార్, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ముందస్తు భద్రత సమన్వయ (అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైజన్) సమావేశం నిర్వహించారు. భారత ఉప రాష్ట్రపతి ఈనెల 24వ తేదీన ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం చెరుకుని, అక్కడ నుండి రోడ్డు మార్గాన ముసునూరు లోని గౌర్మెట్ పాప్ కార్ణికా ఫ్యాక్టరీ కి చేరుకుంటారని, ఉప రాష్ట్రపతి వచ్చే మార్గంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సభా కార్యక్రమం నిర్వహణ, కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, వారికి కల్పించే భద్రత చర్యలు, ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై ఉపరాష్ట్రపతి భద్రతా అధికారులు, పోలీస్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తడికలపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ తూతా లక్ష్మణరావు, బ్యాంక్ చైర్మన్ తూతబాలాజీ, నందిగామ శ్రీనివాసరావు వీళ్ళందరూ ప్రోత్సాహంతో కొత్త కేబుల్ ను బిగించడం జరిగింది.



ఏలూరు జిల్లా, తడికలపూడి, ఆగస్టు 23 ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి ఎస్సీ కాలనీలో ఉన్న పంచాయతీ మోటర్ కరెంటు కేబుల్ వైర్ రిపేరుగా వచ్చి మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ఎస్సీ కాలనీ వాసులకు ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా కాలనీవాసులకు మంచినీరు సప్లై చేయడం జరిగింది. కొత్త కేబుల్ కొనడానికి 45000 రూపాయలతో ఎస్సి పేట ప్రజలు తాగునీటి అవసరం స్వయంగా మాజీ సర్పంచ్ తూతా లక్ష్మణరావు తడికలపూడి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూత బాలాజీ కుమార్ (బాలు) నందిగం శ్రీనివాసరావు వీళ్లందరి చొరవతో కొత్త కేబుల్ తెప్పించి మోటార్ కు బిగించడం జరిగింది. గ్రామంలోని ప్రజలకు మంచినీటి వెద్దడి లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది.

## కంచిలి మండల సర్వసభ్య సాధారణ సమావేశం



శ్రీకాకుళం జిల్లా, కంచిలి, ఆగస్టు 23 (ఈరోజు కంచిలి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో "సర్వసభ్య సాధారణ సమావేశం" ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో తిరుమల రావు గారు, అధికారులు, సిబ్బంది మరియు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది.



### రైతుల క్రాప్ ఇన్సూరెన్స్ సమస్య:

మీసేవ కేంద్రాల్లో క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై సంబంధిత వ్యవసాయ అధికారులకు విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.

### ఎంఎస్ పల్లి సమస్య:

ఆదివారాల్లో ఎంఎస్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదనే అంశాన్ని సమావేశంలో ప్రస్తావించి, ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అదేవిధంగా వ్యవసాయం, వైద్యం, పంచాయతీరాజ్, సంక్షేమం తదితర అన్ని శాఖలకు సంబంధించిన సమస్యలు మరియు అభివృద్ధి అంశాలపై విభాగాల వారీగా సమగ్రంగా చర్చించడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం.

## వివాహ కార్యక్రమలకు హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,బోయ. తిప్పేస్వామి



కళ్యణదుర్గం గోవిందు ఆగస్టు 23కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం లోని కెంచంపల్లి, జంబూగుంపల, నిజవల్లి గ్రామాలలో, వైస్సార్సీపీ నాయకులు,మహేంద్ర, పాలక్షి, గంగాధర్,నాగరాజు,గౌని ప్రభాకర్,గార్ల ఆహ్వానం మేరకు, డా. తలారి రంగయ్య ఆదేశాల మేరకు,రాష్ట్ర కార్యదర్శి, మరియు గుంతకల్లు, అనంతపురం అర్బన్, నియోజకవర్గల, పార్టీ అబ్జార్వర్, బోయ. తిప్పేస్వామి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీ, బీమారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు, వన్నూర్ రెడ్డి, మాజీ వాల్మీకి రాష్ట్ర, డైరెక్టర్, పాలక్షి, ఎంపీటీసీ డా. ఈరన్న,మండల కన్వీనర్, హనుమంతరాయుడు, కంబదూరు, మండల కన్వీనర్, హనుమంత రాయుడు, మాజీ సర్పంచులు,గంగాధర, రామమూర్తి,విజయ్ కుమార్, బొమ్మయ్య, ఓబన్న,హనుమంత రాయుడు అత్తావుల్లా జగన్, ప్రభాకర్, వెంకటేష్, లింగప్ప,మాజీ జడ్పీటీసీ సభ్యులు, రాజ్ గోపాల్,బిసి సెల్, రాష్ట్ర కార్యదర్శి, ఈ రాము, తాలూకా, ఎస్.సి సెల్ అధ్యక్షులు, తిప్పేస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు, నాగలక్ష్మి,మేధావి విభాగం, అధ్యక్షులు, బాబు, ఐటీ విభాగం, అధ్యక్షులు మర్రిస్వామి, మండల ఉపాధ్యక్షులు, భీమప్ప, టౌన్ కన్వీనర్, బొమ్మజ్జిపల్లి, మల్లి,పోలింగ్ బూత్, కన్వీనర్, సజ్జల శ్రీనివాసులు, మండల ఎస్.సి సెల్, నాయుకులు, అనుమేష్,పార్టీ



నాయకులు,రఘు, పెద్దిరాజు,దివాకర్ రెడ్డి,శిర్ల మంజునాథ్, నాగేష్,మాజీ డీలర్ నాగరాజు,గంగాధర, రమేష్,కిషోర్,లెలిన్ బాబు, కుందుర్పయ్య,ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.నూతన వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాము.జై జగన్‌జై వైఎస్సార్సీపీజై డా. తలారి రంగయ్య

## మర్రిమాకులపల్లి సర్పంచ్ బాపూజీ కూతురు కేశఖండన కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన మాదినేని ఉమామహేశ్వర నాయుడు"



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 23ఁఅనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండల కేంద్రంలోని శ్రీ కమల మల్లేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన వైసీపీ నాయకులు మర్రిమాకులపల్లి మాజీ సర్పంచ్ గుద్దెళ్ల బాపూజి కూతురు "నిశ్విక శ్రీ" కేశ ఖండన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని





కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 23 చిత్రదుర్గం జిల్లా కేంద్రంలో నేడు రాయపాటి గోపి (రాయపాటి అనూఫ్) ఆహ్వానం మేరకు రాయపాటి నిలయం గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ రెడ్డి, అమిలినేని యశ్వంత్, దేవినేని నవీన్ ,దేవినేని అవినాష్. కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భీమవరం జువ్వలపాలెం రోడ్డు లోని ఉషోదయ హాస్పిటల్ నూతన భవన ప్రారంభోత్సవం

ప్రతినిధి భీమవరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి






నాయకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన పుదుచ్చేరి ఎమ్మెల్యే శ్రీ మల్లాడి కృష్ణారావు బొమ్మిడి నాయక్ గజమాలతో ఘన స్వాగతం పలికా రు అనంతరం గనుల శాఖ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పుదుచ్చేరి ఎమ్మెల్యే శ్రీ మల్లాడి కృష్ణారావు కలిసి ఉషోదయ హాస్పిటల్స్ నూతన భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా నూతన భవనంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ఉషోదయ హాస్పిటల్స్ మరింత అభివృద్ధి చెందాలని శ్రీ బొమ్మిడి నాయకర్ ఆకాంక్షించారు

## నేడు కొత్తపాలెం-1లో 'మీకోసం' అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావాలి

ఎంపీడీవో సీతామహాలక్ష్మి వెల్లడి



అల్లూరి జిల్లా చింతపల్లి ఆగస్టు 23 :చింతపల్లి మండల పరిధిలోని కొత్తపాలెం-1 గ్రామ పంచాయతీలో సోమవారం 'మీకోసం' (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ - పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చింతపల్లి ఎంపీడీవో సిహెచ్. సీతామహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే అవసరం లేకుండా, పాలకులే నేరుగా వారి ముంగిటకు వెళ్లి సత్వర పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎంపీడీవో పేర్కొన్నారు. కాబట్టి అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎవరూ గైర్హాజరు కావొద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేదిక వద్ద తగిన ముందస్తు ఏర్పాట్లు చేయాలని కొత్తపాలెం-1 పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం గురించి ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించి విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పాడేరు ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల నియామకం



అల్లూరి జిల్లా చింతపల్లి/, ఆగస్టు 23 : పాడేరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్), మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ), మాదిగ మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) నూతన కమిటీలను ఏకగ్రీవంగా నియమించినట్లు ఆయా సంఘాల నాయకులు తెలిపారు. ఉమ్మడి అల్లూరి జిల్లా ఇన్‌ఛార్జి మోర్త బుజ్జిబాబు మాదిగ ఆదేశాల మేరకు పాడేరులో ఈ ఎన్నిక ప్రక్రియను చేపట్టారు. ఉమ్మడి అల్లూరి జిల్లా సీనియర్ నాయకులు మసరుపాము ధారబాబు మాదిగ, కుందూరు రాజు మాదిగ, పెదపూడి నాగేశ్వరరావు మాదిగ, చిందాడ చిన్న మాదిగ, పాడేరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు పెదపూడి పవన్‌కల్యాణ్ పర్యవేక్షణలో నూతన బాధ్యులను ఎన్నుకున్నారు. ఎంఆర్పీఎస్ పాడేరు మండల అధ్యక్షుడిగా ఎత్తుల దామోదర్ మాదిగ, అధికార ప్రతినిధిగా చిన్నం నాగేశ్వరరావు మాదిగ నియమితులయ్యారు. ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా బెన్నుల అప్పారావు మాదిగ, అధికార ప్రతినిధిగా చిన్నం రాజు మాదిగ బాధ్యతలు చేపట్టారు. అలాగే మాదిగ మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) అధ్యక్షురాలిగా ఎత్తుల మంగమ్మ మాదిగ, అధికార ప్రతినిధిగా చిన్నం ఈశ్వరమ్మ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు వెల్లడించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులకు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అణగారిన వర్గాల హక్కుల సాధనకు, సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు.

## తుగ్గలి మండల రౌడీషీటర్లకు ఎస్సై నరేష్ కౌన్సెలింగ్

తుగ్గలి: ఆగస్టు 23 )తుగ్గలి మండలంలోని రౌడీషీటర్లకు ఆదివారం ఎస్సై నరేష్ హెచ్చరికలు జారీ



చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాలలో అనవసర గొడవలకు తావివ్వకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఎవరైనా గొడవలకు ప్రోత్సహిస్తే పోలీసులకు తెలపాలన్నారు. సత్ప్రవర్తనతో ఉంటే రౌడీషీట్ తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.

## జొన్నగిరి ఎస్సై కీలక సూచనలు



తుగ్గలి ఆగస్టు 23.జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జొన్నగిరి ఎస్సై మల్లికార్జున వాహనదారులకు ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అతివేగంగా వెళ్లరాదని అన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మైనర్ వాహనాలు నడపవద్దని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## జొన్నగిరిలో ప్రభుత్వ బాలుర వసతి గృహంలో యోగ కార్యక్రమం






తుగ్గలి ఆగస్టు 2)జొన్నగిరి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఆదివారం ఉదయం యోగ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా సంక్షేమ అధికారి డి. రమేష్ మాట్లాడుతూ యోగ అనేది జీవితంలో దినచర్యలో భాగం కావాలని, చిన్నతనం నుండే అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యోగ వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో వార్డెన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమిలినేని ని మర్యాదపూర్వకంగా
# కలసిన ఎమ్మెల్సీ రమాదేవి



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 23గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతపురం జిల్లా వడ్డెర ముద్దుబిడ్డ దళవాయి రమాదేవి నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే స్వగృహం బృందావనంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## వివాహ రిసెప్షన్ హాజరైన ఉమామహేశ్వర నాయుడు.



కళ్యణదుర్గం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం ఒంటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కరణం వెంకటేశులు (ఎ.పి.జి.బి. రెండు ఎస్ట్ మేనేజర్) ఆహ్వానం మేరకు వారి కుమారుడు మిథున్ వెడ్స్ నిహారిక వివాహ రిసెప్షన్కు కళ్యాణదుర్గం పట్టణంలోని సిరి కన్వెన్షన్లో హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప,బాబు, శ్రీనివాసులు, వెంకయ్య, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు మండలం తిమ్మాపురం
## బాలికల రెసిడెన్షియల్ గురుకుల దారుణ పరిస్థితులు

**స్కూల్ ఆవరణంలో చనిపోయిన కాకి – దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు**

కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 23కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం, తిమ్మాపురం: తిమ్మాపురం బాలికల రెసిడెన్షియల్ గురుకుల ఆవరణంలో పారిశుధ్యం పూర్తిగా అధ్వాన్నంగా మారింది. గత ఆదివారం నుంచి గురుకుల ఆవరణంలో చనిపోయిన కాకి పడి ఉండి దుర్వాసన వస్తున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెత్త చెదారం ఎక్కడికక్కడే ఉండటం, బాత్రూమ్ లు రోజూ శుభ్రం చేయకపోవడం వల్ల బాలికలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.



ప్రిన్సిపాల్ పర్యవేక్షణ కొరవడిందని, సిబ్బంది టైం పాస్ చేస్తూ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ఈ గురుకుల సమస్యల గురించి తల్లిదండ్రులకు చెబితే, తల్లిదండ్రులు వచ్చి ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని ప్రశ్నిస్తే తమ పిల్లలను తిట్టి కొడతారేమోనని భయంతో బాలికలు చెప్పలేకపోతున్నారని సమాచారం.దీనిపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రోజువారీ తనిఖీలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప డిమాండ్ చేశారు. పరిస్థితుల్లో మార్పు రాకపోతే తల్లిదండ్రులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాను



# లోకేష్ పర్యటన ఏర్పాట్లపై
# ప్రభుత్వ విప్‌తో ఎమ్మెల్యే అమిలినేని చర్చ



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 23ఈ నెల 25న రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లులో విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణపై రాయదుర్గం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు స్వగృహంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణ, నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మోరెపల్లి చౌలం మల్లికార్జున, పార్లమెంట్ కార్యదర్శి షామీర్.తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.లోకేష్ పర్యటనను విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రజల కోసం... అభివృద్ధి కోసం.తెలుగుదేశం పార్టీ ముందడుగు!

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి





కళ్యణదుర్గం గోవిందు ఆగస్టు 23కళ్యణదుర్గం నియోజవర్గం కుందుర్పి మండలం జంబూగుంపల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మహేంద్ర ఆహ్వానం మేరకు, కావేరి మరియు ఓబుళపతిల వివాహ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన వధూవరులు కావేరి, ఓబుళపతిలను హృదయపూర్వకంగా ఆశీర్వదించి, జీవితంలో అన్ని సంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు మరియు స్థానిక పెద్దలు వైసీపీ సీనియర్ నాయకులు ఒ రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి తలారి వెంకటేశులు సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి , మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాబు రెడ్డి, నాగిరెడ్డిపల్లి రామాంజనేయులు, మాజీ ప్రజాప్రతినిధులు : మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, బెస్తరపల్లి మాజీ సర్పంచ్ హనుమంతరాయుడు,బిటి రాము, జీకే యువసేన సభ్యులు : వీరేశ్ యాదవ్, దొడగట్ట సూరి యాదవ్,బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో వేడుకగా సాగిన ఈ వివాహ వేడుక గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూతన దంపతులకు గ్రామస్థులు అందరూ ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## కార్యకర్త భార్య మరియు కుమార్తె
## ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరం...

**నివాళులు అర్పించిన జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చూడి ఉలిగయ్య గారు...**



కౌతాళం23.08.2026 రిపోర్టర్ నరేష్ నిన్నటి రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం సులేకేరి గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని రసూల్ గారి భార్య అంగన్వాడీ ఆయా



"షాహిన్ బి(38)" కుమార్తె యాసిన్ (13) దైవదర్శనం కోసం హంపి వెళ్ళి తుంగభద్ర నది నందు స్నానం ఆచరిస్తూ ప్రమాదవశాత్తు నదిలో కొట్టుకుపోయి తల్లి కూతుళ్లు మృతి చెందడం అత్యంత బాధాకరం. కర్ణాటక పోలీస్ మరియు ఎన్డీఆర్ఎఫ్ సహాయంతో నిన్నటి సాయంత్రం షాహిన్ గారి మృత దేహం లభ్యంతో కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. ఈరోజు గ్రామానికి వెళ్ళి మృతదేహానికి నివాళు లర్పిస్తూ శాంతిని కాంక్షిస్తూ,కుటుంబానికి ప్రాగాడ సానుభూతి తెలియజేస్తూ అన్ని విధాలు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి లబ్ధిని కుటుంబానికి చేరే వరకు అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు నాగిరెడ్డి,హనుమంతు రెడ్డి, పురుషోత్తం, బిజెపి లింగన్న,కె ఆర్ చంద్ర,కురి నరసప్ప,శివరామిరెడ్డి,మర్రిసిద్ద,ఈరణ్ణ వెంకటేష్,లక్కే గోవిందు,శివ చూడి, హల్వి ప్రకాశ్ మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## ఏలూరు జిల్లా ఈరోజు ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న కైకలూరు ఎక్స్ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు చింతలపూడి ఇంచార్జ్ కంభం విజయరాజు





ఏలూరు జిల్లా, చింతలపూడి, ఆగస్టు 23 ( ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కైకలూరు ఎక్స్ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు( డిఎన్ఆర్ ),చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు ఈరోజు ఉదయం ద్వారకాతిరుమల(చిన్న తిరుపతి)లో కొలువైయున్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని రాజ్యసభ సభ్యులు పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి , ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్( జెపి ) తో కలిసి దర్శించుకున్నారు.

## కీర్తిశేషులు జగ్గవరపు జానకి రెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి సజ్జల రామకృష్ణ, వై వి సుబ్బారెడ్డి, కంభం విజయ రాజు హాజరయ్యారు



ఏలూరు జిల్లా, చింతలపూడి, ఆగస్టు 23(ఎర్రంపల్లి గ్రామంలో ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షురాలు, కీర్తిశేషులు జగ్గవరపు జానకి రెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి , రాజ్యసభ సభ్యులు, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ వై.వి. సుబ్బారెడ్డి , చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ శ్రీ కంభం విజయరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా జానకి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో పాల్గొని, జానకి రెడ్డి సేవలను స్మరించుకున్నారు.

## తడికలపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ తూత లక్ష్మణరావు బ్యాంక్ చైర్మన్ తూత బాలాజీ నందిగామ శ్రీనివాసరావు వీళ్ళందరూ ప్రోత్సాహంతో కొత్త మోటర్ ను బిగించడం జరిగింది.



ఏలూరు జిల్లా, కామవరపుకోట, ఆగస్టు 23 ( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి ఎస్సీ కాలనీలో ఉన్న పంచాయతీ మోటర్ కరెంటు కేబుల్ వైర్ రిపేరుగా వచ్చి మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ఎస్సీ కాలనీ వాసులకు ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా కాలనీవాసులకు మంచినీరు సప్లై చేయడం జరిగింది కొత్త కేబుల్ కొనడానికి 45000 రూపాయలతో ఎస్సి పేట ప్రజలు తాగునీటి అవసరం స్వయంగా మాజీ సర్పంచ్ తూతా లక్ష్మణరావు తడికలపూడి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూత బాలాజీ కుమార్ (బాలు) నందిగం శ్రీనివాసరావు వీళ్లందరి చొరవతో కొత్త కేబుల్ తెప్పించి మోటార్ కు బిగించడం జరిగింది. గ్రామంలోని ప్రజలకు మంచినీటి వెద్దడి లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార




ఏలూరు జిల్లా, చింతలపూడి, ఆగస్టు 23చింతలపూడ పట్టణంలోని శాసనసభ్యుల వారి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన ప్రజలు వారి సమస్యలను శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించి, ఆయా సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని శాసనసభ్యులు తెలిపారు.ప్రజాదర్బార్,చింతలపూడి ప్రజాసేవ సొంగారోషన్‌కుమార్

# స్థానిక ఎన్నికలకు జనసైనికులు, జనసేన శ్రేణులు సిద్ధం కావాలి..

ఏలూరు జిల్లా, ఏలూరు, ఆగస్ట్ 23 () ప్రజల పక్షాన పోరాష్ట్రటమే జనసేన సిద్ధాంతమని వెల్లడి..స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి.. ఈనెల 25వ తేదీ నుండి 30 వ తేదీ వరకు కార్పోరేటర్ అభ్యర్థుల అప్లికేషన్ స్వీకరణ.. ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్, ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు..ఏలూరు, ఆగష్టు 23 రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. జనసేన పార్టీకి జనసైనికులు వీర మహిళలే అసలైన బలమని, వారి అంకిత భావంతోనే పార్టీ బలోపేతం అవుతుంది అన్నారు. ఆదివారం ఏలూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో సమన్వయంతో పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జన సైనికుల అభిమతం కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే జనసేన పార్టీ ముందుకు సాగుతుందని చెప్పారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల సమస్యలపై పోరాడే తత్వం జనసేన పార్టీ ప్రత్యేకత అని రెడ్డి అప్పలనాయుడు అన్నారు. ప్రజల కోసం నిబద్ధతతో పనిచేయడం, క్రమశిక్షణతో వ్యవహరించడం, పోరాట స్ఫూర్తిని కలిగి ఉండడం వంటి విలువలను పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొదటి నుంచే జనసైనికులు వీర మహిళలకు నేర్పారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు వీర మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక వ్యవస్థను రానున్న రోజుల్లో ఏర్పాటు చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ సంకల్పించారని, ఆయన వెల్లడించారు.. జనసేనలో కష్టపడి పని చేసే కార్యకర్తలకి ఎప్పటికీ ప్రాధాన్యం, గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఏలూరులో 50 డివిజన్లోనూ జనసేన పార్టీ బలంగా ఉందన్నారు. జనసేన నాయకులు కార్యకర్తలను ఈ విధంగా సమయపరుస్తున్నామన్నారు.. 5, 10 రోజుల సమయాన్ని వారికి కేటాయించామని, ఏలూరులో జనసేన పార్టీ నుండి కార్పోరేటర్ అభ్యర్థిగా పోటీ చేయబోయే వారికోసం అప్లికేషన్ స్వీకరించుటకు ఐదుగురితో కూడిన కమిటీని నియమించామని, ఈ కమిటీలో జనసేన నాయకులు రాఘవయ్య చౌదరి , శిరిపల్లి ప్రసాద్ , నిమ్మల జ్యోతి కుమార్, కస్తూరి సాయి తేజస్విని , ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా అప్లికేషన్లు స్వీకరిస్తారు.. వీరు ఆ అప్లికేషన్లు పరిశీలించి వారి యొక్క సామర్థ్యం, అక్కడ ఉన్న కమ్యూనిటీ, నాయకత్వ పటిమ అన్నింటిని పరిగణలోకి తీసుకొని జనసేన పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొంటారన్నారు. ఈనెల 25వ తేదీ నుండి 30 వ తేదీ వరకు కార్పోరేటర్ అభ్యర్థులు తమ అప్లికేషన్లు పార్టీ కార్యాలయం నందు సమర్పించాలని అన్నారు. అన్ని స్థానిక సంస్థల్లోనూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో , ప్రజలకు మంచి పరిపాలన అందించే విధంగా, స్థానిక సంస్థలు బలపడే విధంగా, జనసేన శ్రేణులు అందరూ కలిసికట్టుగా కూటమికి మద్దతుగా నిలవాలన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో, పార్టీ అభివృద్ధి విస్తరణ దిశగా ఏలూరులో త్వరలోనే పలు కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందుకు జనసైనికులు, వీర మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.. ఏలూరు నగరంలోని 50 డివిజన్ లో పోటీ చేసే స్థాయికి పార్టీని బలోపేతం చేయాలనే, జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను, ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎన్డీఏ కూటమి పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారాశేషు, జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి , మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ , రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు , జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ల శ్రీనివాస్ , జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్ , జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా , నగర అధ్యక్షులు వీరంకిపండు , గౌరవ అధ్యక్షులు నగిరెడ్డి కాశి నరేష్ , కార్పోరేటర్లు పొలిమేర దాసు , కోయ సత్తిబాబు మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జీలు, నగర కమిటీ సభ్యులు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.



# రైతులను అన్ని విధాలుగా ఆదు కోవాలి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 3) నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఎల్ ని నో ప్రభావం వలన ఖరీఫ్ సీజన్ లోని పత్తి, కంది, పెసర,ఆ ముదం, వరి పంటలు వర్షాలు లే క ఎండుముఖం పడుతున్నాయ ని సామాజిక కార్యకర్త హెచ్. న ర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన బిజ్వార్ లో పంట పొలా లను పరిశీలించి రైతుల తో మా ట్లాడారు. ఈ సంవత్సరం వర్షాలు లేక బోరు బావులలో భూగర్భ జ లాలు పడిపోవడం వలన వరిపొ లాలకు నీళ్లు సరిపోకపోవడం వ లన నేల నేర్రలు పారుతున్నాయి అని రైతులు రాజప్ప, మల్లేష్ చె ప్పారు అని అన్నారు.పత్తి పొలా లు ఎండుముఖం వేసి పూత,పిం దె రాలిపోతున్నాయి అన్నారు. ఒక ఎకరం పొలంకు పెట్టుబడి 3 0000 వేల వరకు పెట్టారని తెలి పారు. ఇలాంటి పరిస్థితులలో రై తులను ఆదుకోవడం కోసంప్రధా నమంత్రి ఫసల్ బీమా యోజన లాంటి పథకాలు అమలు చేయా లని కోరారు. ఈ సంవత్సరం వ ర్షాలు లేక పెట్టిన పెట్టుబడి వచ్చే అవకాశం లేదు. కావున ఎకరాకు 20 వేల నష్టపరిహారం చెల్లించి రై తులను ఆదుకోవాలని విజ్ఞప్తి చే శారు.

# కలుషితమవుతున్న, మిషన్ భగీ రథ త్రాగు నీళ్లు.

---పర్యవేక్షణ లేని అధికారులు..



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 3 నారాయణపేట జిల్లా, మరికల్ మండల కేంద్రంలో హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్లే 167 వ, జాతీయ రహదారి పక్కన అన గా! 33/11విద్యుత్ సబ్ స్టేషన్ ముందు భాగాన గల మిషన్ భ గీరథ నీటి సరఫరా లో భాగంగా ఉన్న గేట్ వాల్ నుండి నీళ్లు ఊ బకాయిస్తూ గేటు వాల్ గుంత నిండిపోయి



ఉన్నది. మక్తల్ పట్టణ ప్రజలకు ప్రతిరోజు కొన సాగుతున్న మిషన్ భగీరథ పైప్ నుండి నీళ్లు సరఫరా చేసిన ప్పుడు గేటు వాలు గుంతలో లీ కైన నీళ్లు నిండిపోయి,చెత్త, చెదా రంతో పేరుకు పోయి,పైపు లోని కి వెళ్లిన కలుషిత నీళ్లు,ప్రజలు సే వించినప్పుడు వారికిఅస్వస్థలకు గురి కావచ్చు, వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రబలి, విష జ్వరాలు రావచ్చు,అందుకు మిషన్ భగీర థ సంబంధిత అధికారులు వెంట నే స్పందించి, గేటు వాలు గల నీ టి గుంతలో ఈ కలుషితమైన నీ టిని తొలగించి, గేటువాల్ మర మ్మతులు చేపట్టాలని,స్థానికులు చెబుతున్నారు. ఇది ఇలా ఉండ గా మన్నెంకొండ నుండి మక్తల్ ప ట్టణానికి వెళ్లే మిషన్ భగీరథ పై పు లైన్ నీళ్ల గుంత లో నిలిచి పో యిన నీళ్లను వెంటనే తోడేసి,మ ళ్లీ యధా విధిగా ప్రజలకు మంచి నీళ్లు సరఫరా చేయాలని స్థానికు లు తెలిపారు.

## లక్ష్మీపూర్ లో దొంగల బీభత్సం

## ఇంటి తాళం పగులగొట్టి విలువైన వస్తువుల అపహరణ




మానకొండూర్ ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి, మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి రాపాక లక్ష్మణ్ ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు ఇంటికి తాళం వేసి ఉన్న విషయం గమనించిన దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడి విలువైన వస్తువులను బంగారం వెండి ఇత్తడి డీజే కు సంబంధించిన వస్తువులు మరియు బ్యాండ్ కు సంబంధించిన వస్తువులు సుమారు మూడు లక్షల విలువ అయిన వస్తువులను దొంగలించారు ఈరోజు బాధితుడు రాపాక లక్ష్మణ్ మానకొండూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# అనుమానాస్పదలో బాలుడు మృతి.




సంగారెడ్డి జిల్లా( సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎనికేపల్లి గ్రామంలో విషాదం రెండున్నర సంవత్సరాల మహా తేజ్ నిన్న సాయంత్రం 5:30 గంటల సమయంలో అదృశ్యమయ్యాడు కుటుంబ సభ్యులు గ్రామ యువకులు ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు రాత్రి 8:30 గంటలకు సమీపంలోని గురువాయు కుంటలో బాలుడి మృతదేహాన్ని గుర్తించారు అనుమానాస్పద మృతిగా బాలుడిని హత్య చేసి చెరువులో పడేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

# ఎల శేఖర్ బాబుకు ‘యూత్ ఎక్సలెన్స్ అవార్డు--2026’

కళాభారతిలో ఘనంగా ప్రదానం




మానకొండూర్ ఆగస్ట్ 2 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఎల శేఖర్ బాబుకు ‘యూత్ ఎక్సలెన్స్ అవార్డు--2026’ లభించింది. ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ, చిరంజీవి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. కరీంనగర్ :కళాభారతిలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ ప్రతాప్, జబర్దస్త్ నటుడు జీవన్, మిలీనియం శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ చేతుల మీదుగా ఎల శేఖర్ బాబు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ బాబును బేగంపేట గ్రామస్తులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు జర్నలిస్ట్ గోపు మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు

## లూసియానా యూనివర్సిటీ (అమెరికా) 2026 డాక్టరేట్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం..

డా.కాయితి శంకర్, రాష్ట్ర కోఆర్డినేటర్



రిపోర్టర్ జగిత్యాలజిల్లా , ఆగస్టు 23:సమాజంలో ఉత్తమ సేవలు అందించిన వారికి లూసియానా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు, డాక్టర్ భీమ్ రావ్ ఇంటర్నేషనల్ అవార్డు, లార్డ్ బుద్ధ ఇంటర్నేషనల్ అవార్డు లను సెప్టెంబర్ 06 వ తేదిన ఆదివారం రోజున (మహారాష్ట్ర) పూనే లో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందించనున్నట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) కో ఆర్డినేటర్ డా.కాయితి శంకర్ ఆదివారం పత్రిక ప్రకటన లో తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30 తేదిలోగ దరఖాస్తు లను 9491322556 నెంబర్ కు అందించాలని కోరారు

## నార్పల మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల వెరిఫికేషన్ స్పెషల్ డ్రైవ్

నార్పల,ఆగస్టు 23 : ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నార్పల మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల వివరాల పరిశీలన ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో,ఇప్పటికే నోటీసులు అందుకున్న ఓటర్లందరూ వెంటనే స్పందించాలని మండల అధికారులు కోరారు. నోటీసులు పొందిన వారు ఈరోజే నార్పల మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసి,తమ ఓటరు ఐడీ మరియు అవసరమైన ధృవీకరణ పత్రాలతో తమ వివరాలను వెరిఫై చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకొని,ఓటరు జాబితా ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని అధికారులు ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల : యంపిడిఓ

**నార్పల ఆగస్టు 23 : రాష్ట్ర ఎన్నికల కమీషన్ వారి సర్క్యులర్ నెం.73/ఎస్ ఈ సి-బి2/2026 ఆదేశాల మేరకు నార్పల మండల పరిధిలోని డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను నార్పల మండల పరిషత్ కార్యాలయంతో పాటు,మండల పరిధిలోని అన్ని (17) గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు ప్రజల పరిశీలన కొరకు ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఓటర్ల వెరిఫికేషన్ స్పెషల్ డ్రైవ్ కూడా జరుగుతున్న నేపథ్యంలో,నోటీసులు అందుకున్న ఓటర్లందరూ ఈరోజే మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి తమ వివరాలను వెరిఫై చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక ఓటర్లు,ప్రజాప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యంపిడిఓ కోరారు.**

## ప్రజాప్రతినిధికి రక్షణ లేదా? కొత్త సార్సాల సర్పంచ్‌పై దారుణ దాడి కలకలం!

అభివృద్ధి పనులు చేస్తుంటే అడ్డుకోవడం దుర్మార్గం



కాగజ్ నగర్ కొత్త సార్సాల ఆగస్టు 23   కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాల గ్రామంలో చోటుచేసుకున్న ఒక ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. గ్రామానికి సేవ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ కొండగొర్ల ప్రకాష్‌పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడటం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఓ ప్రజాప్రతినిధికి రక్షణ కరవు కావడం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.?విధుల్లో ఉన్న సమయంలోనే ఉద్రిక్తత?కొత్త సార్సాల గ్రామంలో వీధి దీపాల సమస్యలను పరిశీలించడంతో పాటు, రానున్న వినాయక చవితి వేడుకల ఏర్పాట్ల నిమిత్తం అనువైన స్థలాన్న...

# ఖాకీ దుస్తుల్లో కీచకులు.. లంచం కోసం కక్కుర్తి! ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఎస్ఐ, కానిస్టేబుల్

చందానగర్ పోలీస్ స్టేషన్‌లో కలకలం.. కేసు దర్యాప్తు కోసం రూ. 75 వేలు డిమాండ్ చేసి ఏసీబీ వలలో చిక్కిన వైనం!



హైదరాబాద్ చందానగర్ ఆగస్టు 23 ప్రజలను రక్షించాల్సిన రక్షకభటులే భక్షకులుగా మారుతున్న దయనీయ పరిస్థితికి నిదర్శనమిది. చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటూ, బాధితుల బలహీనతలను ఆసరాగా చేసుకుని అందినకాడికి దండుకుంటున్న ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చందానగర్ పోలీస్ స్టేషన్‌లో వెలుగుచూసిన ఈ ఉదంతం పోలీసు శాఖలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కేసు దర్యాప్తు పేరుతో, ఛార్జ్ షీట్ దాఖలు చేయడం కోసం నిస్సిగ్గుగా లంచం డిమాండ్ చేసిన ఓ ఎస్ఐ, కానిస్టేబుల్ ఏసీబీ అధికారులకు పక్కా ప్లాన్‌తో దొరికిపోయారు.అసలు ఏం జరిగింది??రంగారెడ్డి రేంజ్ ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం... చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో దర్యాప్తును వేగవంతం చేయడానికి మరియు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడానికి సబ్ ఇన్‌స్పెక్టర్ బందేల బల్ రాజ్ ఎ౧ వన్ కానిస్టేబుల్ బి. రాఘవేంద్ర ఎ౨ టు బాధితుడిని తీవ్రంగా వేధించారు. ఇందుకోసం ఏకంగా రూ. 75,000 భారీ మొత్తాన్ని లంచంగా డిమాండ్ చేశారు. బాధితుడి నుంచి ఇప్పటికే వివిధ రూపాల్లో అక్రమ ప్రయోజనాలు పొందడమే కాకుండా, మిగిలిన డబ్బుల కోసం ఒత్తిడి తెచ్చారు.?ఈ క్రమంలో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో రంగంలోకి దిగిన అధికారులు పక్కా వ్యూహం రచించారు. ఏసీబీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో ఎస్ఐ సూచన మేరకు ఆయన ఆఫీసు టేబుల్ డ్రా నుంచి రూ. 75,000 నగదును అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా స్వాధీనం చేసుకున్నారు.?సాంకేతికంగానూ అక్రమాలు.. యూపీఐ ద్వారా వసూళ్లు!?కేవలం నగదు రూపంలోనే కాకుండా, ఈ అవినీతి అధికారులు ఆధునిక సాంకేతికతను కూడా తమ అక్రమ సంపాదనకు వాడుకోవడం గమనార్హం. ఇదివరకే ఎస్ఐ రూ. 20,000 నగదును నేరుగా స్వీకరించగా, కానిస్టేబుల్ బి. రాఘవేంద్ర యూపీఐ డిజిటల్ పేమెంట్స్ ద్వారా రూ. 10,000 చొప్పున అక్రమ ప్రయోజనం పొందినట్లు ఏసీబీ విచారణలో వెల్లడైంది. డిజిటల్ లావాదేవీల ద్వారా కూడా లంచాలు వసూలు చేస్తూ వ్యవస్థను ఎంతలా భ్రష్టుపట్టిస్తున్నారో దీని బట్టి అర్థం చేసుకోవచ్చు.?ప్రత్యేక కోర్టుకు నిందితులు?లంచం తీసుకుంటూ పట్టుబడిన సబ్ ఇన్‌స్పెక్టర్ బందేల బల్ రాజ్, కానిస్టేబుల్ బి. రాఘవేంద్రలను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటూ, నిందితులను హైదరాబాద్‌లోని ఎస్‌పిఈ ఽ ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తున్నారు. పోలీసు శాఖలో ఇలాంటి అవినీతి అధికారుల వల్ల వ్యవస్థకే మచ్చ వస్తోందని పౌర సమాజం మండిపడుతోంది.

**ప్రజా విజ్ఞప్తి:**

ప్రభుత్వ శాఖల్లో, ముఖ్యంగా పోలీసు విభాగంలో ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడాల్సిన అవసరం లేదు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను గానీ, వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా లేదా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అధికారులను సంప్రదించవచ్చు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ అధికారులు మరోసారి స్పష్టం చేశారు. అవినీతిపై ప్రజలందరూ సమష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్ ఆగస్టు 23 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి,క్యాన్సర్ బారినపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు తొలిదశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. అయితే ఆసుపత్రులకు వస్తున్న కేసుల్లో ఎక్కువ శాతం మూడో, నాలుగో దశకు చేరుకున్నవేనని, తొలిదశలో గుర్తించిన కేసులు చాలా తక్కువగా ఉంటున్నాయని చెప్పారు. క్యాన్సర్‌పై సరైన అవగాహన లేకపోవడం, వ్యాధి లక్షణాలను ప్రారంభంలోనే గుర్తించకపోవడం,






వైద్య పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలు క్యాన్సర్ లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తుగా గుర్తిస్తే మెరుగైన చికిత్సతో వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని తెలిపారు.క్యాన్సర్ బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందుతున్నాయని తెలిపారు. ఇకపై మానకొండూర్ నియోజకవర్గంలోని క్యాన్సర్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా తనవంతు బాధ్యత తీసుకుంటానని, ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారుఅంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని కోరారు. పైలెట్ ప్రాజెక్టుగా మానకొండూరులో వైద్య శిబిరం నిర్వహించామని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ అన్ని మండలాల్లో నిర్వహిస్తూ ప్రజలకు వైద్య అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ కవ్వంపల్లి అనురాధ తెలిపారు. వైద్య శిబిరానికి వెల్లువెత్తిన ఆదరణమానకొండూర్ మండల కేంద్రంలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మూడు రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఎం.ఎన్.జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ హైదరాబాద్ ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రం వారు క్యాన్సర్ క్లీనింగ్ టెస్టులు నిర్వహించగా, రేకుర్తి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి , పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, నరేష్, రేవెల్లి రాజలింగం, ఇర్ఫాన్, కోంద్ర సురేష్, పెంచాల కిషన్ రావు, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల సత్యనారాయణ,రామడుగు హరీష్ , గొల్లెన కనుకవ్వ, ఎడ్ల శ్రీధర్, గొల్లెన కొమురయ్య, కలవేని శ్రీనివాస్, ఎన్ బాపురావు, కే.చిరంజీవి,కనకం కుమార్, తమ్మిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న బీహార్ కు చెందిన వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు




ఇబ్రహీంపట్నం ఆగస్టు 23 గిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మెట్పల్లి డిఎస్పి రాములు సూచన మేరకు మెట్ పల్లి సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ మరియు అతని సిబ్బందితో యుక్తంగా టీంను ఫామ్ చేసి గంజాయి అమ్ముతున్న వారిని పట్టుకునే ప్రయత్నంలో తేదీ 23/08/2026 రోజున బీహార్ రాష్ట్రానికి చెందిన సాగర్ కుమార్ తండ్రి కమల్ కిషోర్ బహర్దార్ 19 సంవత్సరాలు అను వ్యక్తి ఇబ్రహీంపట్నం వైపు గంజాయి అమ్మటకు వస్తున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు ఆ వ్యక్తి కోసం కాపు కాస్తుండగా మెట్పల్లి నుండి ఆర్టీసీ బస్సులో ఇబ్రహీంపట్నం వచ్చిన నిందితుడు సాగర్ కుమార్ ను ఇబ్రహీంపట్నం బస్టాండ్ లో పట్టుకుని అతనిని విచారించగా అతను నాలుగు నెలలుగా మెట్పల్లి పట్టణంలో ఒక రూమ్ అద్దెకు తీసుకొని అతని తండ్రి అతని స్నేహితుడితో కలిసి ఉంటూ రోజువారిగా హమాలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు బీహార్ నుంచి గంజాయిని తీసుకొచ్చి గత కొంతకాలంగా మెట్పల్లి పట్టణ పరిసర ప్రాంతాల్లో గల వ్యక్తులకు అమ్ముతున్నాడు అని అదే క్రమంలో పది రోజుల క్రితం బీహార్ కి వెళ్లి ఒక కిలో గంజాయిని తీసుకొచ్చి మెట్పల్లి పరిసర ప్రాంతాల్లో అమ్మగా మిగిలిన 300 గ్రాముల గంజాయిని ఇబ్రహీంపట్నం మండల పరిసర ప్రాంతాల్లో అవసరం ఉన్న వ్యక్తులకు అమ్ముదామని మెట్పల్లిలో ఆర్టీసీ బస్సు ఎక్కి ఇబ్రహీంపట్నం బస్టాండ్ లో ప్రభుత్వ నిషేధిత గంజాయితో దిగినానని ఒప్పుకోగా అతనిని అదుపులోకి తీసుకొని అతని వద్ద గల 300 గ్రాముల ఎండు గంజాయి మరియు ఒక మొబైల్ ఫోను సీజ్ చేసి అతని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది ఇట్టి ఆపరేషన్ లో ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ తో పాటు వారి సిబ్బంది కానిస్టేబుళ్లు సంతోష్ కుమార్ ప్రశాంత్ చైతన్య మహేందర్ లు చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్నారని మెట్పల్లి సిఐ బి సురేష్ బాబు ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ లను కానిస్టేబుళ్లు సంతోష్ కుమార్ ప్రశాంత్ చైతన్య మహేందర్ లను అభినందించారు ఇకపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో యువత ప్రభుత్వ నిషేధిత గంజాయిని సరఫరా చేసిన లేదా గంజాయి తాగుతున్నట్టుగా సమాచారం వచ్చిన అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని మెట్పల్లి సిఐ బి సురేష్ బాబు మరియు ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ లు హెచ్చరించారు

# నేడే ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముట్టడి.

ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని విజయవంతం చేయాలి: ఏఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్రెం చిరంజీవి పిలుపు.



ఆదిలాబాద్, ఆగస్టు 23: ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణతో పాటు ఐటీడీఏ ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 24న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) ప్రధాన కార్యదర్శి తొర్రెం చిరంజీవి తెలిపారు.ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి కోసం ఏర్పాటైన ఐటీడీఏ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఆదివాసీ ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ స్ఫూర్తిని కాపాడటంతో పాటు ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రధానంగా జల్--జంగల్--జమీన్‌పై ఆదివాసీల హక్కులు, అటవీ హక్కుల చట్టం--2006, పీసా చట్టం--1996, 1/70 భూ హక్కుల చట్టం, రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రాంతాల పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఆదివాసీ ప్రాంతాల్లో విద్యార్థులు, యువతకు మెరుగైన విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని చిరంజీవి కోరారు. ఆదివాసీల హక్కులు, భూములు, అడవులు, సహజ వనరుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆగస్టు 24న నిర్వహించనున్న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాతో పాటు వివిధ ఆదివాసీ ప్రాంతాల నుంచి ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రెం చిరంజీవి పిలుపునిచ్చారు.ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కార్మిక చట్టాలపై కేంద్రం దాడి: ఏఐటీయూసీ పోరుబాట

సత్తుపల్లిలో ఘనంగా కార్మిక ప్రదర్శన.. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్




సత్తుపల్లి ఆర్ సి/ ఆగస్టు 23(:కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్మికులకు రక్షణగా ఉన్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ విమర్శించారు. ఖమ్మం జిల్లా 17వ ఏఐటీయూసీ మహాసభల సందర్భంగా ఆదివారం సత్తుపల్లిలో నిర్వహించిన కార్మిక ప్రదర్శన, సెమినార్‌లో ఆయన మాట్లాడారు.అంబేద్కర్ సెంటర్ నుంచి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సదస్సులో నరసింహ మాట్లాడుతూ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం దాసోహమవుతోందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు తీసుకురావడం వల్ల కార్మికుల శ్రమ మరింత దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందన్నారు.ఇప్పటికే అనధికారికంగా రోజుకు 10 నుంచి 16 గంటలు పని చేయిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగిస్తే కార్మికుల జీవితాలు మరింత దుర్భరంగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ప్రభుత్వాలు దయతో ఇచ్చినవి కావని, దశాబ్దాల తరబడి కార్మికులు సాగించిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులని పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల కారణంగా సంఘటిత రంగంలోనూ అసంఘటిత రంగాన్ని తలపించేలా వేతనాలు మారాయని అన్నారు.ఉద్యోగ భద్రత, పని గంటలు, వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై లేబర్ కోడ్‌లు ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే తెలంగాణలో వేతనాలు తగ్గించే చర్యలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 10 గంటల పని విధానం తీసుకురావడం బాధాకరమని విమర్శించారు.సోమవారం జరిగే మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు బాగం హేమంతరావు, పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ షాబీర్ పాషా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.జి. క్లెమెంట్, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, జిల్లా కార్యదర్శి టి.రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, వేము రాంబాబు, మహాదేవ లక్ష్మి, నిమ్మటూరి రామకృష్ణ, బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, సింగరేణి ఏఐటీయూసీ కార్యదర్శి సముద్రాల సుధాకర్, తడికమళ్ల యోబు, రంజాన్ బీ, ఊడల కృష్ణమూర్తి, వజీర్ మియా, రామారావు తెలగారపు, కంచి శ్రీను, వల్లెపు శ్రీను, పోలేటి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి సత్యావతి, పిల్లి బుచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ప్రజలపై అణచివేత పెరిగింది

ప్రజా, సామాజిక ఉద్యమకారులను 'దిమ్మగీ నక్సలైట్లు'గా చిత్రీకరించడం దుర్మార్గం: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేత గోకినేపల్లి వెంకటేశ్వరరావు




సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 23 (: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న ప్రజా, సామాజిక ఉద్యమకారులను తీవ్ర పదజాలంతో దూషిస్తూ 'దిమ్మగీ నక్సలైట్లు'గా చిత్రీకరించడం దుర్మార్గమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు విమర్శించారు. ఆదివారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కల్లూరు డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ నాయకులు బి. లాజర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థులు, యువత, ప్రజా ఉద్యమకారులపై అణచివేత ధోరణులు అవలంబించడం సరికాదన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశంలో నిరంకుశ పాలన సాగిస్తూ ప్రజలను అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు దేశ సంపదను కట్టబెట్టే విధానాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు, విద్యార్థులు, యువత చేపడుతున్న ఉద్యమాలకు ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. మోడీ పాలనలో దేశం ఆర్థిక, రాజకీయ, సామాజిక సంక్షోభంలోకి వెళ్లిందని, ప్రజల జీవన పరిస్థితులు తీవ్రంగా దెబ్బతిన్నాయని విమర్శించారు.పార్టీ జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో నిరాశ, నిస్పృహ నెలకొన్నాయని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకుపెన్షన్లు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని పుల్లయ్య ఆరోపించారు. గంజాయి ప్రభావంతో యువత, విద్యార్థుల జీవితాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల మీదుగా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న చిన్నతరహా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని, రైతాంగానికి సాగునీరు అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రవి, జిల్లా సహాయ కార్యదర్శి కే. శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గంటా శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్, జి. లలిత, కే. పుల్లారావు, టీ. రాజు, ఒగ్గు నాగిరెడ్డి, మాల్యాద్రి, పరిమళ, వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొ క్కలు,మట్టి దిబ్బలు తొలగింపు.

--పసుపుల గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్,ఆధ్వర్యంలో అభి వృద్ధి పనులు.....

నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 3 నారాయణపేట జిల్లా, మరికల్ మండల పరిధిలోని పసుపుల



గ్రా మం నుండి బస్సు స్టేజ్ వరకు వె ళ్లే రహదారికి ఇరు వైపులా పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలు, ముళ్ల పొదలను సర్పంచ్ నర్మదా ( రవి కుమార్ గౌడ్ ), ఉప సర్పంచ్ మ హేష్,యువకుల ఆధ్వర్యంలో చే పట్టిన అభివృద్ధి లో భాగంగా పనులు సిబ్బంది తో తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పం చ్ నర్మదా రవికుమార్ గౌడ్, ఉప సర్పంచ్ మహేష్,ఇరువురు మా ట్లాడుతూ.జాతీయరహదారినుం డి గ్రామంలోకి



రావడానికి దాదా పు రెండు కిలోమీటర్ల పొడవునా రహదారికి ఇరువైపుల పిచ్చిమొ క్కలు,మట్టి దిబ్బలు రాళ్లు,చెత్తా, చెదారం,రహదారిపై పేరుకుపోవ డం వలన వాహనదారులకు, కా లిన డకన వెళ్లే వారికి,ఇబ్బందిగ ఉండడంవలన,ఆదివారం ఈ కా ర్యక్రమంచేపట్టడం జరిగిందని తె లిపారు.ఈ కార్యక్రమంలో సర్పం చ్ నర్మద రవి కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ మహేష్,యువకులు,డి. నరసింహులు,టీచర్ భీమన్న,భా నుచందర్,రాజు,వెంకటయ్య,జే. కొండప్ప,వినోద్, వెంకటేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు.త దితరులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

# ఆటో,క్యాబ్,కారు,తుఫాన్, డ్రైవ ర్స్ బందును విజయవంతం చే ద్దాం.

సిఐటియు జిల్లా కార్యదర్శి బంద మీది బలరామ్.....




నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 3 ( ఆర్.టి.ఐ ఎక్స్ (ప్రెస్ న్యూస్) ఆగస్టు 24 నుంచి రాష్ట్రవ్యాప్తం గా తుఫాన్, కారు, ఆటో డ్రైవర్, బందును విజయవంతంచేద్దామ ని సిఐటియు జిల్లా బలరామ్ పి లుపునిచ్చారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యా నికి ఎలక్ట్రానిక్ వెహికల్ ఆటోలు పరిమిషన్ ఇవ్వడం వలన ఆటో డ్రైవర్స్ తీవ్రం గా నష్ట పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది నే డు హైదరాబాద్ కి పరిమితమైన ప్పటికీ భవిష్యత్తులో వివిధజిల్లా ల విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మహాల క్ష్మి పథకం ఉచిత బస్సు వల్ల న ష్టపోతున్న ఆటో డ్రైవర్స్ కు ఆర్టీ సీ యాజమాన్యానికి ఎలక్ట్రానిక్ ఆటో అనుమతి ఇవ్వడంశరఘా తమన్నారు.ఆటో ,తుఫాను ,కారు,వ్యాన్ క్యాబ్ తదితర రవాణ రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ ల సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షే మ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాకముందు కాం గ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆటో డ్రైవర్స్ కు జీవన భృతి 12 వేల రూపా యలు వెంటనే అమలు చేయా లని డిమాండ్ చేశారు.

## 51 కోట్ల అక్రమ లావాదేవిల పై ఫిర్యాదు చేసిన, కలెక్టర్ స్పందిం చకపోవడం ఏమిటి.

-సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా.....

--అఖిలపక్ష నాయకుల పిలుపు...



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 3 ( ఆర్ టి ఐ ఎక్స్ (ప్రెస్ న్యూస్ )నారాయణపేట జిల్లా కేంద్రంలోని చేనేత సొసైటీలలో 51 కోట్ల అక్ర మ లావాదేవిలు జరిగాయయని, అవినీతికి పాల్పడుతున్నారని, నారాయణపేట జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక కి ఫిర్యాదు చేసి న పట్టించుకోకపోవడం ఏమిటని తెలుగుదేశం పార్టీ రాష్ట్రనాయకు లు ఓం ప్రకాష్,బహుజనసమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు బొది గల శ్రీనివాసులు, తెలంగాణ రా ష్ట్ర రక్షణ సేన (బి ఆర్ ఎస్) పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోల శ్రీనివా స్ సిఐటియు జిల్లా కార్యదర్శి బ లరాం,రాజ్యాధికార పార్టీ జిల్లాఅ ధ్యక్షులు కృష్ణ మడివాల్ చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయ కులు కెంచినారాయణ డిమాండ్ చేశారు.ఆదివారం రోజునారాయ ణపేట జిల్లా కేంద్రంలో అఖిలపక్ష పరిళ నాయకులు కార్మిక సంఘా ల నాయకులు ఆధ్వర్యం లో జరి గిన సమావేశంలో వారు మాట్లా డారు.చేనేత కార్మికుల సమస్యల పై సెప్టెంబర్ 9న జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా చేయబోతు న్నట్లు వారు తెలిపారు.చేనేత కా ర్మికుల సమస్యల పరిష్కరించ డంలో అధికారుల నిర్లక్ష్యం నిర సిస్తూ సొసైటీ పెద్దల అక్రమ లా వాదేవీల పైన విచారణ చేయాల ని కోరుతూఈ ధర్నాజరగబోతుం దని తెలిపారు. అర్హులైన చేనేత కార్మికులకు సొసైటీ లలో సభ్య త్వం ఇవ్వాలని ఎన్ని సార్లు విన్న వించుకున్న సొసైటీని నడిపిస్తు న్న అధ్యక్ష కార్యదర్శులు పట్టిం చు కోవడంలేదని ఆందోళన వ్య క్తం చేశారు. సొసైటీ లావాదేవీల ను తమ వ్యక్తిగత ప్రయోజనాల కు వాడుకుంటున్న అధ్యక్ష కార్య దర్శులను సొ సైటీ సభ్యత్వాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చేనేత సొసైటీ కార్మికుల కోసం పని చేయాలి. తప్ప కొద్ది మంది స్వార్థపర ప్రయోజన కో సం కాదన్నారు.అది ఉపయోగ పడకూడదన్నారు.నేతన్న బీమా యోజన కింద ప్రభుత్వం అంద జేస్తున్న ఐదు లక్షల రూపాయలు దళారీల చేతిలో పడుతున్నాయ ని ఆరోపించారు.ఎన్నోఏళ్లుగా జీ వనం కొనసాగిస్తున్న గాంధీనగర్ చేనేత కార్మికుల ఇళ్లకు యజమా న్యపు పక్కలు కల్పించాలన్నారు 1961 సంవత్సరంలో గాంధీ నగ ర్ సొసైటీ ఆధ్వర్యంలో 100 మం ది చేనేత కార్మికులకు444 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు అంద జేసి ఇల్లు నిర్మించి ఇచ్చారన్నారు అ యితే కార్మికుల కు ఇంటి యజ మాన్యపు హక్కులు కల్పించకపో వడం వలన సొంత ఇంటిలోనే ప రాయివారిలా జీవించాల్సినదుస్థి తి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచే శారు.చేనేత కార్మికుల సమస్యల పై కలెక్టర్ గారికి విన్నవించిన పరి ష్కారాని కి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు అందుకే అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యం లో సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముం దు ధర్నాకు పిలుపునివ్వడం జరి గిందన్నారు. అంతలోపు చేనేత కార్మికుల చైతన్య ఉద్యమ కార్య క్రమము చేయనున్న మన్నారు. వీధివీధిన చేనేత కార్మికులను స సమావేశపరిచి గడపగడపన నే తన్నను కలవడం జరుగుతుంద న్నారు. అనంతరం చేనేత ఉద్య మ కరపత్రాన్ని అఖిలపక్షం నా యకులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు గుడ్సే నర్సింహ, తె లుగుదేశం పార్టీ నాయకులు రా ఘవ నాయుడు ,సిపిఎం నారా యణపేట పట్టణనాయకులు సో ఫీ బజార్ హుస్సేన్, బహుజన సమాజ్వాది పార్టీ నాయకులు అశోక్,గౌతమ్ శివ,అజయ్,చేనే త కార్మిక సంఘం కాంగ్రెస్ సీని యర్ నాయకులు హాజీ తుల్జా రం, చేనేత కార్మిక సంఘం పట్ట ణ నాయకులు యాబన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ లో అక్రమ వసూళ్ల ఫిర్యాదుపై ఎలాంటి విచారణ చర్యలు చేపట్టని ఆర్ఎంఈ రాజు డీఎంఈ చంద్రమౌళి

- 20 రోజులైనా చర్యలు శూన్యం
- అక్రమ వసూళ్ళ దోపిడిని టీజీఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకవెళ్లాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్‌లోని టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్‌లో పనిచేస్తున్న బిక్షపతి , అరుణ్ అనే ఉద్యోగులు ఆన్‌లైన్ ఛార్జీల నెపంతో ప్రతి పార్సెల్ బ్యాగ్‌పై రూ. 20 అడుగుతున్నందుకు వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

వివరాల్లోకి వెళితే పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ కు తేదీ 16 జూలై 2026 రోజున సాయంత్రం తన ఫోన్లో వచ్చిన మెసేజ్ పై తేదీ 17 జూలై 2026న ఉదయం 9:46 గంటలకు తన పార్సెల్ బ్యాగ్ (కన్సైన్‌మెంట్ నంబర్ 3123751) తీసుకోవడానికి తాను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల బస్ స్టేషన్ లోని టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కు వెళ్లారు.వారు తన పార్సెల్ బ్యాగ్ తీసుకుంటున్నప్పుడు, టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్‌లో పనిచేసే అరుణ్ బొబ్బిలి సత్యనారాయణ ను ఆపి తన బ్యాగ్ తీసుకోనివ్వలేదని రూ. 20 ఆన్‌లైన్ ఛార్జీ చెల్లించాలని చెప్పాడు. ఇప్పుడు మా భిక్షపతి అన్న ఇక్కడ లేదని ఒకవేళ వస్తే తనని తిడతాడని చెప్పి తన పార్సిల్ ని తీసుకొని పోనివ్వకుండా ఆపారని. తన పార్సెల్ బ్యాగ్ పంపిన వ్యక్తి పూర్తి ఛార్జీలు చెల్లించారని మీకు మళ్లీ రూ. 20 ఎందుకు ఇవ్వాలని బొబ్బిలి సత్యనారాయణ అరుణ్‌తో చెప్పారు. అయితే, అరుణ్ తన మాట వినకపోవడంతో, బొబ్బిలి సత్యనారాయణ ఉదయం 9:51 గంటలకు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ఫిర్యాదు నెం.(9154298559) కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ డిఎంఈ చంద్రమౌళి కి ఫోన్ చేసి లౌడ్ స్పీకర్‌లో పెట్టి అరుణ్ తో మాట్లాడమని చెప్పడంతో డిఎంఈ చంద్రమౌళి వెంటనే ఫోన్ ఇవ్వమని చెప్పడంతో తాను ఫోన్‌ను అరుణ్‌కు ఇచ్చినప్పుడు, చంద్రమౌళి అరుణ్ ను డబ్బులు ఎందుకు అడుగుతున్నావని ప్రశ్నించారు. అరుణ్ డీఎంఈ చంద్రమౌళితో భిక్షపతి అన్న లేడు అతను వస్తే నన్ను తిడతారని చెప్పాడు. డిఎంఇ చంద్రమౌళి మీరు వెళ్ళండి సార్" అన్నారు. తాను తన బ్యాగ్‌ను బైక్‌పై పెడుతుండగా, భిక్షపతి అక్కడికి వచ్చి రూపాయలు 20 ఆన్‌లైన్ ఛార్జ్ డబ్బులు ఇచ్చావా అని అడిగాడు. అప్పుడు బొబ్బిలి సత్యనారాయణ ఆ రూ. 20 ఎందుకు ఇవ్వాలి ? తాను మళ్ళీ భిక్షపతితో మాట్లాడాతూ ఉదయం 10:07 గంటలకు మళ్ళీ చంద్రమౌళికి ఫోన్ చేసి మాట్లాడుతునప్పుడు భిక్షపతి తనపై చాలా గట్టిగా అరుస్తూ ఇబ్బంది పెట్టడం డిఎంఈ చంద్రమౌళి కూడా అది స్పష్టంగా విన్నారని మొదట అరుణ్ , చివరగా భిక్షపతి 20 రూపాయల కోసం లాజిస్టిక్స్ సేవలో చాలా అసౌకర్యాన్ని కలిగించారని ఇలా ప్రతి పార్సిల్ పై 10 , 20 రూపాయలు డబ్బులు వసూలు చేయడం ఏంటని అరుణ్ భిక్షపతి లపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోని వారిని తొలగించాలని కోరుతూ ఫిర్యాదు దరఖాస్తును తేదీ 31 జూలై 2026 రోజున ది రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ బస్ స్టేషన్ కరీంనగర్ జిల్లా 505001 కు పంపించడం జరిగిందని తన ఫిర్యాదు పై 20 రోజులైనా కూడా ఎలాంటి విచారణ చర్యలు చేపట్టలేదని థర్డ్ పార్టీ (ప్రైవేట్) ఏజెంట్ కింద పని చేసే అరుణ్ , బిక్షపతి ఉద్యోగులు అవినీతికి పాల్పడుతూ టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ సేవలపై నమ్మకం కోల్పోతారని ప్రజలు ఎప్పుడో ఒక్కసారి ఏదో ఒక సందర్భంలో ఇచ్చే ఫిర్యాదు పై కూడా ఎలాంటి విచారణ , ప్రక్రియ , చర్యలు తీసుకోకపోతే ఎలా ? ఉన్నత ఉద్యోగులు థర్డ్ పార్టీ ప్రైవేట్ ఏజెన్సీ అంటూ ఇలాంటి చర్యలు తీసుకోకుండా విధుల నిర్లక్ష్యం ఎలా చేస్తారని ప్రజలు, వినియోగదారులు మోసపోవాల్సిందేనా అంటూ బొబ్బిలి సత్యనారాయణ రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు పై డిస్టిక్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్రమౌళి పై అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఇలా నిర్లక్ష్యం వహించిన ఆర్ఎంఈ రాజు పై , డీఎంఈ చంద్రమౌళి పై , టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ( థర్డ్ పార్టీ ప్రైవేట్) ఏజెంట్ పై పెద్దపల్లి బస్ స్టేషన్ టీజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ లో వసూలు చేసే ఆన్లైన్ చార్జీల పేరుతో అక్రమ వసుళ్ళ విషయాన్ని టిజిఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకవెళ్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

# డీఎస్పీ ఆధ్వర్యంలో ముదిరెడ్డిపల్లిలో కార్డెన్ సెర్చ్.

23 మోటార్ సైకిల్స్ ఒక కారు స్వాదీనం.



జడ్చర్ల ఆగస్ట్ 23.జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని డి.ఎస్.పి ఆధ్వర్యంలో ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారము రోజు తెల్లవారుజామున 60 మంది పోలీసులు అధికారులతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా వాహన పత్రాలు సరిగ్గా లేని 23 టూ వీలర్స్ మరియు ఒక కారును స్వాధీనపరచుకోవడం జరిగింది. డి.ఎస్.పి మాట్లాడుతూ ముదిరెడ్డిపల్లి గ్రామ సేజ్ సమీపంలో ఉన్నందున ఎక్కువమంది ఉత్తర రాష్ట్రాల వారు జీవనోపాధి కోసం ఇక్కడికి వస్తారు, వారికి ఇక్కడ రూములు అద్దెకు ఇచ్చేటప్పుడు వారికి సంబంధించిన ఆధార్ కార్డులు, ఫోన్ నెంబర్లు ఇంటి యజమానులు కచ్చితంగా తీసుకోవాలని, వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకుండా బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు, బి సి ఆర్ బి డిఎస్పి రమణారెడ్డి, జడ్చర్ల రూరల్ సి ఐ మహేష్, జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, రాజాపూర్ ఎస్సై రాజశేఖర్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్కూర్ గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న, గ్రామ సర్పంచ్ కంభంపాటి స్వాతి జగన్



మధిర, అత్కుర్,ఆగస్టు23, మధిర మండలం ఆత్కూర్, గ్రామంలో నవశకం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ కంభంపాటి స్వాతి జగన్ , వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మరియు మాజీ సర్పంచ్, అబ్బూరి సంధ్యారాణి రామకృష్ణ , ఉప సర్పంచ్ శంకర్రావు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# హై స్కూల్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల కార్యక్రమం.

ముఖ్యఅతిథిగా హాజరైన ఎం ఈ ఓ సుధాకర్.

విద్యార్థులకు చదువు, క్రీడలు, క్రమశిక్షణ ఎంతో అవసరం.




జడ్చర్ల ఆగస్ట్ 23.జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన మాదిరి ఎన్నికల కార్యక్రమం, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ సుధాకర్, సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, ఉప సర్పంచ్ మంత్రి రామ్ చందర్, ఈ సందర్భంగా వారు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా క్రీడలు మరియు క్రమశిక్షణ కూడా విద్యార్థి ఎదుగుదలకు ఎంతగానో అవసరమని చక్కగా వివరించారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తి నిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సుధాకర్, సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, ఉప సర్పంచ్ మంత్రి రామచందర్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పాల్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు భీమమ్మ చంద్రయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గుడ్ల స్వరూప శ్రీశైలం, రహమత్ పాషా, సంతోష్ నాయక్, గుర్రం కాడి చెన్నయ్య, నాయకులు సత్యనారాయణ గౌడ్, గుర్రంకాడి యాదగిరి, చుక్క నరసింహులు, పోలేపల్లి నరసింహులు, గుడ్ల నరసింహ, ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, పాపయ్య, మురళి, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగ బంజారా సంస్కృతికి ప్రతీక: భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హీరాలాల్

భాగ్యనగర్ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు.. సంప్రదాయ నృత్యాలతో అలరించిన యువతులు



ఖమ్మం జిల్లా , కారేపల్లి , ఆగస్టు 23: బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించే బంజారా సమాజంలో తీజ్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. భాగ్యనగర్ తండాలో తొమ్మిది రోజులుగా తీజ్ పండుగ వేడుకలను యువతులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు చేస్తూ తీజ్ పండుగ సంప్రదాయాలను కొనసాగించారు. శనివారం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతలకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బంజారా సంప్రదాయ నృత్యాలతో యువతులు, మహిళలు సందడి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ.. బంజారా సమాజం అనాదిగా ప్రకృతిని ఆరాధిస్తూ, ప్రకృతితో మమేకమై జీవిస్తోందన్నారు. తమ జీవన విధానంలో భూమి, పంటలు, పశుసంపదకు ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు. తీజ్ పండుగ ద్వారా ప్రకృతి పట్ల తమకున్న అనుబంధాన్ని చాటుకోవడంతో పాటు బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నామని తెలిపారు. తీజ్ పండుగ గ్రామంలోని ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను చాటుతుందని అన్నారు. యువతులు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, చివరి రోజు సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, బానోత్ రాందాస్ నాయక్, లకావత్ దామ్లా, భగవాన్ దాస్, హతీయ, బాబా, తోప్య, బానోత్ రాంచందర్, బానోత్ మంగీలాల్, లావుడ్యా ఈర్య, భూక్యా తారాచంద్, వీరన్న, గాంధీ, రాంబాబు, గోబ్రియ, బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఆమనగల్లులో ఘనంగా శ్రీ సుర్ర సముద్రం కట్ట మైసమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. బోనాల సమర్పణ.. పూర్ణాహుతి.. అన్నప్రసాద వితరణ

ఆమనగల్లు, ఆగస్టు 23:ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని సుర్ర సముద్రం చెరువు కట్ట వద్ద కొలువుదీరిన శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్, 14వ వార్డు కౌన్సిలర్ ముక్తాల వెంకటయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వార్షికోత్సవ వేడుకలకు సద్గురు శాంకరి అఘోరి మాత హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, బోనాల సమర్పణ, గణపతి పూజ, కంకణధారణ, పూర్ణాహుతి తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కిటకిటలాడింది.తెల్లవారుజామునే ప్రారంభమైన పూజా కార్యక్రమాలు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం 6 గంటలకు పంచామృతాభిషేకం, 7 గంటలకు ప్రత్యేక పూజలు, 7.30 గంటలకు కంకణధారణ, 8 గంటలకు గణపతి పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణతో పాటు ఆలయ సంప్రదాయాల ప్రకారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, 12.30 గంటలకు తీర్థప్రసాద వితరణ, ఒంటి గంటకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ప్రముఖుల హాజరుఈ వార్షికోత్సవ వేడుకల్లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, పీసీబీ ఠాకూర్ బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ యాట గీత, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అలాగే హుజూర్‌నగర్ సీఐ చలమంద రాజు, ఎస్ఐ, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎర్రవోలు మహేష్, ఎనుమల్ల రమేష్, కో-ఆప్షన్ సభ్యులు అల్లాజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మాజీ కౌన్సిలర్ విజయకృష్ణ, సుండూరు ఝాన్సీ శేఖర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు తదితరులు హాజరయ్యారు.పాతకోట శ్రీశైలం, గోరటి భరత్, లండం మల్లేష్, పురుగుల శివ, గంగా రవి, చెన్నంశెట్టి మల్లేష్, మనీ తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ముక్తాల చిన్న వెంకటయ్య, ముక్తాల అంజయ్య, ఎర్రవోలు రాజు, మొక్తాల సాయి, ముక్తాల మని తదితరులు పాల్గొన్నారు.భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణంద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల సమర్పణ, ప్రత్యేక పూజలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో కార్యక్రమం ప్రశాంతంగా, వైభవంగా కొనసాగింది. శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులు ఆమనగల్లు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# తలకొండపల్లి లో ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యం

ఆమనగల్లు, ఆగస్టు 23: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణే లక్ష్యంగా సంఘసంస్కర్త, దాత దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి తన 62వ జన్మదినాన్ని పురస్కరించుకుని 100 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీఐ జానకిరాం రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. కుటుంబ సభ్యులు తమపై ఆధారపడి ఉన్నారనే విషయాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలని, చిన్న నిర్లక్ష్యం కూడా నిండు జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందని అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు.వెంకటేశ్వర్ రెడ్డి సేవా కార్యక్రమం అభినందనీయం: సీఐ జానకిరాం రెడ్డిఅనంతరం సీఐ జానకిరాం రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు. జన్మదిన వేడుకలను వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా 100 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు అందించడం గొప్ప సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు.హెల్మెట్ ధరించడం కేవలం పోలీసుల భయంతోనో, జరిమానా నుంచి తప్పించుకోవడం కోసమో కాకుండా తమ ప్రాణాలను, తమ కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సీఐ సూచించారు. ప్రమాద సమయంలో నాణ్యమైన హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచంగా పనిచేస్తుందని తెలిపారు. దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి వంటి దాతలు ముందుకు వచ్చి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలకు సహకరించడం సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు, స్థానికులు దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా 'హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి' అనే సందేశం ప్రజల్లోకి వెళ్లిందని పలువురు అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో చుక్కాపూర్ సర్పంచ్ వీరేష్, బీజేపీ నాయకులు, మాజీ సర్పంచ్ బక్కి కుమార్, రవి గౌడ్, నీలకంఠ పాండు, మాజీ ఎంపీటీసీ పెరుమాళ్ల రాజు, మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్, రొయ్యల యాదయ్య, శేఖర్ రెడ్డి,

## జాటోత్ లచ్చిరాం పార్థివ దేహానికి నివాళులర్పించిన కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.

ఆగస్టు 23 కేసముద్రంమహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఏఎంసీ చైర్మన్ గంట కేసముద్రం మండల బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ తండ్రి,1వ వార్డ్ కౌన్సిలర్ జాటోత్ సుజాత మామ జాటోత్ లచ్చిరాం నాయక్ అనారోగ్యంతో మృతి చెందిగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఏఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ పరామర్శలో మండల మాజీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,నీలం దుర్గేష్,రావుల మురళి, బానోత్ వెంకన్న,ముజ్జు గుజ్జునూరి బాబురావు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పర్యాటక రంగానికి మకుటంలా.. ఖిల్లా రోప్‌వే!

వెయ్యేళ్ల చరిత్రకు నవశకం.. రోప్‌వేతో ఖమ్మం ఖిల్లాకు కొత్త శోభ

రోప్‌వే పనుల పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష.. పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఖమ్మం, ఆగస్టు 23 వెయ్యేళ్లకు పైగా చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఖమ్మం ఖిల్లా ఇక పర్యాటక రంగంలో సరికొత్త ఆకర్షణగా రూపుదిద్దుకోనుంది. చారిత్రక ఖిల్లాపై రోప్‌వే నిర్మాణానికి రూపకల్పన చేసిన రాష్ట్ర మంత్రి, ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు.. రోప్‌వే పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఖమ్మం చరిత్ర, సంస్కృతి, వారసత్వ సంపదను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.

### వెయ్యేళ్ల చరిత్రకు నవశకం..

విశిష్ట నిర్మాణ శైలికి ఖిల్లా ప్రతీకఖమ్మం ఖిల్లా నిర్మాణంలో హిందూ శిల్పకళ, ఇస్లామిక్ టవర్లు, బౌద్ధ నిర్మాణ శైలుల సమ్మేళనం కనిపిస్తుంది. సుమారు నాలుగు చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన కోట గోడలు 40 నుంచి 80 అడుగుల ఎత్తు, 15 నుంచి 20 అడుగుల వెడల్పుతో నిర్మితమయ్యాయి. కోటకు మొత్తం పది ద్వారాలు ఉండగా.. పట్టర్ దర్వాజగా పిలిచే సింహద్వారం అతిపెద్దదిగా ప్రసిద్ధి చెందింది. సుమారు 60 ఫిరంగులను మోహరించే సామర్థ్యం కలిగిన ఈ కోట నాటి నిర్మాణ నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది.కోటలోని నీటి అవసరాల కోసం జాఫర్ దౌలా పాలనలో సుమారు 60 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పుతో బావిని నిర్మించారు. రాతి మెట్లు, వాచ్ టవర్లు, సొరంగ మార్గాలు తదితర నిర్మాణాలు ఖిల్లా ప్రత్యేకతలను మరింత చాటుతున్నాయి.ఎందరో పాలకుల పాలనకు సాక్ష్యంకాకతీయుల అనంతరం ముసునూరి నాయకులు, మెట్టోల నాయకులు, సీతాబ్ ఖాన్‌గా ప్రసిద్ధి చెందిన సీతాపతి రాజు, కుతుబ్‌షాహీలు, శ్రీకృష్ణదేవరాయలు, అసఫ్‌జాహీల పాలనలను ఖమ్మం ఖిల్లా చూసింది. అనంతరం 1948లో భారత ప్రభుత్వ పాలనలోకి వచ్చింది. ఇలా అనేక రాజవంశాల పాలనకు సాక్ష్యంగా నిలిచిన ఖిల్లా నేటికీ చారిత్రక వైభవాన్ని చాటుతోంది.ఖిల్లా అభివృద్ధికి మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవఖమ్మం ఖిల్లా ఔన్నత్యాన్ని భావితరాలకు అందించడంతో పాటు పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఖమ్మం స్థానిక ఎమ్మెల్యేగా రోప్‌వే నిర్మాణానికి శ్రీకారం చుట్టారుపర్యాటక రంగంలో తుమ్మల ముద్రఖిల్లా రోప్‌వే నిర్మాణం పూర్తయితే ఖమ్మం పర్యాటక రంగానికి కొత్త ఊపిరి అందడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. చరిత్ర, వారసత్వం, ప్రకృతి అందాలను ఒకే వేదికపై ఆస్వాదించే అవకాశం పర్యాటకులకు లభించనుంది. ఖిల్లాపై రోప్‌వే నిర్మాణానికి చొరవ తీసుకున్న మంత్రి తుమ్మలపై పర్యాటక ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భక్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (లోకల్ గైడ్)పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహ శివ పంచాయతన సహిత భక్త ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని, భక్త ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 40 గజాల్లో 7 అంతస్తులా కొండాపూర్‌లో కుప్పకూలిన అక్రమ నిర్మాణం

కొండాపూర్:మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్యనగర్‌లో దారుణం జరిగింది. 40 గజాల స్థలంలో నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా కుప్పకూలింది.పెద్ద శబ్దంతో కూలిన భవన శిథిలాలు పక్కనే ఉన్న వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై పడటంతో ఆ భవనం కూడా పాక్షికంగా దెబ్బతింది. శబ్దం విని స్థానికులు, సమీప హాస్టల్ వాసులు భయంతో బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారా అని గాలింపు కొనసాగుతోంది. ప్రాణ నష్టంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.నాలా పక్కన, కేవలం 50 గజాల్లో 7 అంతస్తుల భవనానికి +ఎవీజ అనుమతులు ఎలా వచ్చాయి? టౌన్ ప్లానింగ్

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ఆటో జేఏసీ బంద్‌కు బూర్గంపాడు మండల ఆటో యూనియన్ సంపూర్ణ మద్దతు



అరుణ ప్రభ:- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపుకు బూర్గంపాడు మండల ఆటో యూనియన్ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆగస్టు 24న చేపట్టనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఆటో యూనియన్ అధ్యక్షులు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం వెంటనే విడుదల చేయాలని కోరారు.

### ప్రధాన డిమాండ్లు

తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి.అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేయాలి.ఆటో కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.రాష్ట్రంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఆర్టీసీ ఆటోలను నిలిపివేయాలి.ఆటో కార్మికుల జీవనోపాధిపై అదనపు భారం మోపకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బూర్గంపాడు మండల ఆటో యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంద్‌కు ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నవదంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన కామిరెడ్డి శ్రీలత



అరుణ ప్రభ: -పాల్వంచ మండలం పెద్దమ్మతల్లి సన్నిధిలోని హెచ్ కన్వెన్షన్ హాల్‌లో లక్ష్మీపురం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి--సత్యవతి దంపతుల కుమారుడు చెన్నకేశవ రెడ్డి--స్రవంతి వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు బూర్గంపాడు మండల మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నవదంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొనకంచి శ్రీను, సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, పంగి సురేష్‌తో పాటు గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.c

## పోతిరెడ్డి ఇంట పెళ్లి సందడి.. నూతన వధూవరులకు ఎమ్మెల్యే పాయం దంపతుల ఆశీర్వాదం

చెన్నకేశవ రెడ్డి--స్రవంతి దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు



పాల్వంచ: పాల్వంచ మండలం పెద్దమ్మతల్లివారి సన్నిధానం పరిధిలోని హెచ్ కన్వెన్షన్ హాల్‌లో పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి--సత్యవతి దంపతుల కుమారుడు చెన్నకేశవ రెడ్డి--స్రవంతి వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం నూతన వస్త్రాలు అందజేసి, నూతన దంపతులకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఎమ్మెల్యే దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తుకు చెక్.. ముగ్గురిని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలింపు

వైద్య పరీక్షల్లో గంజాయి సేవించినట్లు నిర్ధారణ



అరుణ ప్రభ : తాళ్ల గొమ్మూరు పరిధిలోని ఐటీసీ జామాయిల్ ప్లాంటేషన్ వద్ద గంజాయి సేవిస్తున్న ముగ్గురిని బూర్గంపహాడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో వారు గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో భద్రాచలంలోని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. గడికొప్పుల శశికుమార్, సోము సీతారామిరెడ్డి, మహమ్మద్ అఫ్రోజ్ గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు. వైద్య పరీక్షల అనంతరం ముగ్గురినీ పునరావాస కేంద్రానికి తరలించారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
సోమవారం - 24- ఆగస్టు - 2026

# ‘ఆషీకీ 3’ లో శ్రీలీల రీ-ఎంట్రీ!




ట్యాలెంటెడ్ బ్యూటీ శ్రీలీల బాలీవుడ్ కెరీర్ పై ఎంత సీరియస్ గా ఉందో చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే అమ్మడు రెండు..మూడు ప్రాజెక్ట్ ల్ని లాక్ చేసింది. వాటిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న ‘ఆషీకీ 3’ లో అమ్మడు హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న రొమాంటిక్ మ్యూజికల్ చిత్రంలో శ్రీలీల పాత్ర ఎంతో కీలమైంది. ఇప్పటికే చిత్రానికి సంబంధించి కొంత భాగం షూటింగ్ పూర్తయింది. అనంతరం యూనిట్ షూటింగ్ కి కొంత బ్రేక్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా ముంబై కొత్త షెడ్యూల్‌లో శ్రీలీల తిరిగి షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం. ముంబైలోని ప్రత్యేకంగా వేసిన భారీ సెట్స్‌లో అత్యంత వైభవంగా జరుగుతోంది. ఇందులో కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలతో పాటు, కొన్ని మ్యూజికల్ సాంగ్స్ షూటింగ్‌ను యూనిట్ తెరకెక్కిస్తోంది. సెట్స్‌లోకి శ్రీలీల తిరిగి గ్రాండ్‌గా రీ-ఎంట్రీ ఇవ్వడంతో సందడి వాతావరణం నెలకొంది. కార్తీక్ ఆర్యన్ - శ్రీలీల జోడీ చూడచక్కగా ఉందని, ఇద్దరి మధ్య ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రం లో రొమాన్స్ మాత్రమే కాకుండా అద్భుతమైన సంగీతానికి పెద్దపీట వేసి రూపొందిస్తున్నారు. విజువల్స్ పరంగా, మ్యూజిక్ పరంగా ప్రేక్షకులకు అద్భుతమైన దృశ్యకావ్యంగా సినిమా ఉండబోతుందని ప్రేక్షకులు అంచనా అంచనా వేస్తున్నారు. సినిమాలో పాత్ర కోసం శ్రీలీల ప్రత్యేకంగా నటనలోనూ, లుక్స్ పరంగానూ ఎంతో శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల బాలీవుడ్ బాట పట్టడం అమ్మడి కెరీర్‌లో మరో మైలురాయిగా మారుతోంది. ఇప్పటికే టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించిన అమ్మడు హిందీ పరిశ్రమలో కూడా సత్తా చాటేందుకు ఈ సినిమాను బలమైన వేదికగా మలుచుకుంటున్నారు.





# వెంకీ, బాలయ్య, చిరు.. ప్లానింగ్ ఎలా ఉందంటే?



టాలీవుడ్ సీనియర్ హీరోల లైనప్ చూస్తే ఒక క్లియర్ పాటర్న్ కనిపిస్తోంది. కొత్త వాళ్లతో కథా చర్చలు నడుస్తున్నా, వెంటనే సెట్స్ పైకి వెళ్లే సినిమాల విషయంలో మాత్రం తమకు ఆల్రెడీ హిట్ ఇచ్చిన దర్శకులకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. బాలకృష్ణ వీరసింహారెడ్డి తర్వాత మళ్లీ గోపీచంద్ మలినేనితో చీదీఖ111 పట్టాలెక్కించాడు. చిరంజీవి వాల్తేరు వీరయ్య సక్సెస్ ఇచ్చిన బాబీ కొల్లితో మెగా 158 పనులు మొదలుపెట్టాడు. వెంకటేష్ కూడా అనిల్ రావిపూడితో ఎఫ్ 2, ఎఫ్ 3, సంక్రాంతికి వస్తున్నాం తర్వాత మళ్లీ కొత్త సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. అయితే సీనియర్ స్టార్స్ కొత్త దర్శకులను పూర్తిగా పక్కన పెట్టేశారని కాదు. చిరంజీవి ఇప్పటికే న్యూ జనరేషన్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో అధికారికంగా ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ ఫేమ్ అధిక్ రవిచంద్రన్ బాలకృష్ణను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఉందనే ప్రచారం నడుస్తోంది, దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. వెంకటేష్ గతంలో యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో సైంధవ్ చేశాడు. నాగార్జున నా సామి రంగతో విజయ్ బిన్నీకి ఛాన్స్ ఇవ్వడమే కాకుండా, కొత్త వాళ్లు కొత్త కథలతో అన్నపూర్ణ స్టూడియోస్ కి రావాలని ఈ ఆగస్టులోనే ఓపెన్ పిలుపునిచ్చాడు. కొత్త దర్శకుడితో సినిమా అంటే కథ నచ్చడం ఒక్కటే సరిపోదు. సీనియర్ స్టార్‌ను ఎలా ప్రెజెంట్ చేయాలి, థియేటర్లలో అభిమానులు ఏం కోరుకుంటున్నారు అన్న పల్స్ కూడా దర్శకుడికి పట్టుబడాలి. హీరో ఇమేజ్, బాక్సాఫీస్ మార్కెట్, బడ్జెట్ రికవరీ లాంటి లెక్కలు చాలా ఉంటాయి. కొత్త దర్శకుడు మంచి కథ తీసుకొచ్చినా, ఈ కమర్షియల్ హంగులను ఎలా బ్యాలెన్స్ చేస్తాడనే విషయంలో హీరోలకు పూర్తి క్లారిటీ రావాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఆల్రెడీ హిట్ ఇచ్చిన దర్శకుడైతే హీరో బాడీ లాంగ్వేజ్, ఫ్యాన్స్ ఎక్స్‌పెక్టేషన్స్ పై ఒక ఐడియా ఉంటుంది. ఇద్దరి మధ్య ఒక వర్కింగ్ ఈక్వేషన్ ముందే ఉండటం వల్ల కథను సెట్స్ మీదకు తీసుకెళ్లడం కాస్త సులువు కావచ్చు. ఎలాంటి సీన్స్ రాస్తే స్క్రీన్ మీద పేలుతాయి, ఎక్కడ కామెడీ వర్కౌట్ అవుతుంది అన్నది టెస్ట్ చేయాల్సిన అవసరం లేకుండానే ఒక క్లారిటీ ఉంటుంది. అయితే ఈ రిపీట్ కాంబినేషన్లు ఎప్పుడూ హిట్ గ్యారెంటీ ఇవ్వలేవు. గతంలో ఒక పెద్ద హిట్ వచ్చింది కదా అని మళ్లీ కలిస్తే ఆడియన్స్ కచ్చితంగా థియేటర్లకు వచ్చేస్తారనే గ్యారెంటీ సినిమా బిజినెస్‌లో ఉండదు. కాంబినేషన్ క్రేజ్ ఉన్నా, సినిమాలో కంటెంట్ వీక్ అయితే రిస్క్ తప్పదు. గతంలో ఒకే కాంబోలో వచ్చిన కొన్ని సీక్వెల్స్, నెక్స్ట్ ప్రాజెక్టులు తేలిపోయిన సందర్భాలు కూడా ఇండస్ట్రీలో ఉన్నాయి. ఇప్పుడు సీనియర్ హీరోల ప్లానింగ్ చూస్తే తెలిసిన ట్రాక్ రికార్డ్ ఉన్న దర్శకుల వైపు ఒక అడుగు ఎక్కువ వేస్తున్నట్టు కనిపిస్తోంది. కొత్త వాళ్లకు అవకాశాలు లేవని కాదు కానీ, తక్కువ టైమ్‌లో ప్రాజెక్ట్ లాక్ చేయడానికి ప్రూవ్డ్ కాంబినేషన్లే ప్రస్తుతానికి వాళ్లకు ఈజీ ఆప్షన్‌గా మారుతున్నాయి. చివరకు ఏ కాంబినేషన్ అయినా స్క్రీన్ మీద కొత్తదనం చూపిస్తేనే బాక్సాఫీస్ దగ్గర నిలబడుతుంది.




# ‘రాకా’ మీద ఇంత బరువు ఎందుకు?




అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న ‘రాకా’ సినిమాకి సంబంధించి బయటకు వచ్చిన కంటెంట్ చాలా తక్కువ. ఏప్రిల్ నెలలో టైటిల్ అనౌన్స్ చేస్తూ బన్నీ కొత్త లుక్ రిలీజ్ చేశారు. అందులో బట్టతల, నెరిసిన గడ్డం, డార్క్ మేకప్ తో బన్నీని చూసి ఫ్యాన్స్ అంతా షాక్ అయ్యారు. ఆ లుక్ సెన్సేషన్ క్రియేట్ చేసింది కానీ, సినిమా స్టోరీ ఏంటి, బన్నీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది లాంటి ప్రశ్నలకు ఆన్సర్ దొరకలేదు. అందుకే రాబోయే ఫస్ట్ వీడియో మీద అందరి ఫోకస్ పడింది. ఈ సినిమాకు కొత్తగా హైప్ తీసుకురావాల్సిన పనే లేదు. అటు ‘పుష్ప 2’ లాంటి పాన్ ఇండియా హిట్ తర్వాత బన్నీ చేస్తున్న సినిమా. ఇటు ‘జవాన్’ తో బాలీవుడ్ ను షేక్ చేసిన అట్లీ డైరెక్ట్ చేస్తున్న ప్రాజెక్ట్. కాబట్టి క్రేజ్ ఆటోమేటిక్ గా సెట్ అయిపోయింది. ఫస్ట్ లుక్ చూశాక ఇందులో బన్నీది నెగెటివ్ క్యారెక్టరా లేక డార్క్ షేడ్స్ ఉంటాయా అనే క్యూరియాసిటీ జనాల్లో బాగా పెరిగిపోయింది. ఫస్ట్ గ్లింప్స్ లేదా టీజర్ లో కేవలం హీరో ఎలివేషన్ షాట్స్ చూపిస్తే సరిపోదు. అట్లీ ఈ సినిమా కోసం ఎలాంటి ప్రపంచాన్ని సృష్టించాడనేది కనీసం చిన్న హింట్ అయినా ఇవ్వాలి. పైగా రాకా ఒక భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఫిల్మ్ అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. అంత పెద్ద కాన్సెప్ట్ ఉన్నప్పుడు జస్ట్ పోస్టర్ తో మేజిక్ చేయలేరు. విజువల్స్ పడితేనే సినిమా స్కేల్ ఏంటో జనాలకు కనెక్ట్ అవుతుంది. పుష్పరాజ్ క్యారెక్టర్ జనాల మైండ్ లో ఎంత గట్టిగా ముద్ర వేసిందో అందరికీ తెలుసు. ఆ బాడీ లాంగ్వేజ్ ను బ్రేక్ చేయడం అంత ఈజీ కాదు. రాకా ఫస్ట్ లుక్ దానికి పూర్తి ఆపోజిట్ గా ఉంది. ఇప్పుడు రాబోయే వీడియోలో బన్నీ వాయిస్, నడిచే తీరు, యాటిట్యూడ్ అన్నీ కొత్తగా కనిపిస్తేనే ఆ మార్పు ఆడియన్స్ కు సింక్ అవుతుంది. పుష్ప ఇమేజ్ నుంచి బయటపడటానికి బన్నీకి ఇదే కరెక్ట్ టెస్ట్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఫాస్ట్ గానే జరుగుతోంది. ఆగస్టులోనే ఒక స్పెషల్ గ్లింప్స్ వస్తుందని కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతున్నా, మేకర్స్ నుంచి అఫీషియల్ డేట్ రాలేదు. ఇందులో దీపికతో పాటు రష్మిక మందన్న కూడా ఒక పాత్రలో నటిస్తోంది. ఇక రాకా నుంచి నెక్స్ట్ వచ్చే వీడియో యూట్యూబ్ రికార్డుల కోసమే కాదు. అసలు ఆ టైటిల్ కు అర్థం ఏంటి, ఆ షాకింగ్ లుక్ వెనక ఉన్న క్యారెక్టర్ బ్యాక్ గ్రౌండ్ ఏంటి అనే విషయాలపై క్లారిటీ ఇవ్వాలి. ఇప్పటిదాకా రాకా చుట్టూ ఉన్న మిస్టరీ జనాల్లో బాగానే వర్కవుట్ అయింది. ఇక వీడియో వదిలినప్పుడు ఆ క్యూరియాసిటీని ఇంకా పెంచుతారా లేక కథపై ఒక క్లారిటీ ఇస్తారా అనేది చూడాలి.

# రెడ్ ఔట్ ఫిట్ లో హీట్ పెంచేసిన రకుల్..





లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ట్రెండీ లుక్ లో కనిపిస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్న నేటితరం హీరోయిన్స్.. అందుకు తగ్గట్టుగానే గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఇంస్టాగ్రామ్ ఓపెన్ చేస్తే చాలు సెలబ్రిటీల అందాల జాతర అభిమానులకు కన్నుల పండుగగా కనిపిస్తోంది. ఒకరి తర్వాత ఒకరు అందాలను ఆరబోస్తూ షేర్ చేస్తున్న ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కొంతమంది గ్లామర్ వలక పోస్తే మరి కొంతమంది సాంప్రదాయంగా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఇక అలా నిత్యం ఫాలోవర్స్ కి చేరువలో ఉంటూ లేటెస్ట్ ఫోటోషూట్స్ తో ప్రేక్షకులను అలరిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో, నటనతో ఆకట్టుకుంటూ ఇటు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్న ఈమె.. తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఇంస్టాగ్రామ్ వేదికగా తాజాగా పంచుకున్న ఈ ఫోటోలు యువతను ఫిదా చేస్తున్నాయి. రకుల్ ధరించిన ఈ లేటెస్ట్ రెడ్ కలర్ అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. ప్రముఖ డిజైనర్ నీతూ రోహ్రా డిజైన్ చేసిన స్వరోవ్ స్కీ అలంకరణలతో కూడిన ప్రత్యేకమైన ముదురు ఎరుపు రంగు డ్రెస్ ఈమె ధరించింది. షోల్డర్ లెస్ కాలమ్ ఫ్రాక్ ఇది. దీనికి చక్కగా స్వీట్ హార్ట్ నెక్ లైన్ తో లోతైన షీర్ మెష్ ఇన్సర్ట్ తో స్టిచ్ చేశారు. ముఖ్యంగా ఈ డ్రెస్ మొత్తం ఒకే రంగులో విభిన్న ఆకృతులు కలిగిన స్వరోవ్ స్కీ క్రిస్టల్స్ తో చాలా దట్టంగా, నిండుగా డిజైన్ చేశారు. నడుము భాగం వద్ద బిగుతుగా ఉండి.. దీనికి మ్యాచింగ్ గా రెడ్ కలర్ ఫ్యాబ్రిక్ తో బెల్ట్ డిజైన్ చేయగా.. దానికి మధ్యలో ఒక చక్కని బో లాగా డిజైన్ చేశారు. ఈ డ్రెస్ బాటంలో ఫిష్ కట్ ను తలపించేలా డిజైన్ చేశారు. మొత్తానికైతే రకుల్ ప్రీత్ సింగ్ ధరించిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది.

# సంక్రాంతికి సంబరాలు



ముగ్గుల పండుగ కోసం ముస్తాబవుతున్న సినిమాలు చాలానే! అవి ఒకొక్కటిగా విడుదల తేదీని ఖరారు చేసుకొంటున్నాయి. ఆ జాబితాలో చేరిన మరో సినిమా... సాయిదుర్గా తేజ్ ‘సంబరాల ఏటిగట్టు’. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టుగా చిత్రబృందం శనివారం ప్రకటించింది. రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని చేసుకొంటోంది. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: వెట్రివేల్ పళనిస్వామి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, కూర్పు: నవీన్ విజయ్‌కృష్ణ, ప్రొడక్షన్ డిజైన్: గాంధీ నడికుడికర్.

# బాలీవుడ్ నుంచి సౌత్ వరకు...
# జాన్వీ మాస్టర్ ప్లాన్ ఇదేనా?





బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ కెరీర్‌ను గమనిస్తే, అది కేవలం ఒక హీరోయిన్ భాషలు మారుస్తున్న జర్నీలా కనిపించదు. ఆమె సెలెక్షన్స్ చూస్తే, సౌత్ ఇండియన్ మార్కెట్ ను లాంగ్ టైమ్ లో టార్గెట్ పెట్టుకున్న స్ట్రాటజీ కనిపిస్తుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. తెలుగు సినిమాలతో ప్రారంభమైన ఆమె సౌత్ జర్నీ, ఇప్పుడు తమిళ కంటెంట్ వైపు మళ్లుతున్నట్లు డిస్కషన్ జరుగుతోంది. ఇందులో ముఖ్యంగా ఓటీటీకు ప్రాధాన్యం ఇవ్వడం మరింత ఆసక్తికర అంశంగా మారింది. తెలుగు సినిమాల్లో స్టార్ హీరోల సరసన కనిపించిన జాన్వీ, సౌత్ ఆడియన్స్ కు తన పరిచయాన్ని వేగంగా విస్తరించుకుంది. కమర్షియల్ సినిమాల ద్వారా మాస్ రీచ్ సాధించిన తర్వాత, ఇప్పుడు తమిళంలో లేడీ ఓరియెంటెడ్ కథతో ఓటీటీ ప్రాజెక్ట్ వైపు అడుగులు వేస్తోందన్న ప్రచారం యాదృచ్ఛికంగా చూడలేమనే అభిప్రాయం వినిపిస్తోంది. ఒకవైపు పెద్ద సినిమాలు, మరోవైపు కంటెంట్ డ్రివెన్ పాత్రలు అనే రెండు ట్రాక్‌లపై కెరీర్‌ను నిర్మించుకునే ప్రయత్నంగా దీనిని విశ్లేషిస్తున్నారు. తమిళ ఓటీటీలో గత కొంతకాలంగా లేడీ ఓరియెంటెడ్ స్టోరీలకు మంచి ఆదరణ పెరుగుతోంది. గ్రామీణ నేపథ్యాలు, సామాజిక అంశాలు, అణగారిన వర్గాల జీవితాల చుట్టూ తిరిగే కథలు ఆడియన్స్ లో డిస్కషన్ కు దారి తీస్తున్నాయి. అలాంటి వాతావరణంలో స్టార్ హీరోయిన్ ఒక ఉమెన్ సెంట్రిక్ స్టోరీని ఎంచుకోవడం, కేవలం మార్కెట్ విస్తరణ మాత్రమే కాకుండా నటిగా తన పరిధిని పెంచుకునే ప్రయత్నంగా కూడా కనిపిస్తోంది. మరో ఇంట్రెస్టింగ్ అంశం తమిళ వెబ్ సిరీస్‌లలో పెరుగుతున్న స్టార్ పవర్. ఒకప్పుడు వెబ్ సిరీస్‌లు కొత్త నటులకు అవకాశాల వేదికగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితి మారింది. సినిమా స్టార్‌లు కూడా ఓటీటీ ప్రాజెక్ట్‌లను సమాన ప్రాధాన్యంతో చూస్తున్నారు. కారణం పాత్రల బలం, కథలకు లభించే స్వేచ్ఛ, మరియు పాన్ ఇండియా డిజిటల్ ఆడియన్స్. ఈ మార్పు తమిళ కంటెంట్‌కు కొత్త స్థాయిని తీసుకొస్తోంది. ఇది జాన్వీ ఒక్కరి కథ కాదు. కియారా అద్వానీ, దీపికా పదుకొణె, తాప్సీ వంటి హీరోయిన్లు కూడా సౌత్ ప్రాజెక్టులపై ఆసక్తి చూపించడం ఈ ట్రెండ్‌కు సంకేతం. సౌత్ ఇప్పుడు బాలీవుడ్ హీరోయిన్లకు సెకండ్ మార్కెట్ కాదు, మెయిన్ మార్కెట్ గా మారుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలుగు తర్వాత తమిళం, కమర్షియల్ సినిమా తర్వాత కంటెంట్ ఓరియెంటెడ్ ఓటీటీ, మాస్ రీచ్ తర్వాత యాక్టింగ్ కు ప్రాధాన్యం ఉన్న పాత్రలు.. ఈ క్రమాన్ని చూస్తే జాన్వీ కపూర్ సౌత్ స్ట్రాటజీ ఒక లాంగ్ టర్మ్ ప్లాన్‌లా కనిపిస్తోంది. బాలీవుడ్‌లో కంటిన్యూ అవుతూనే సౌత్ లో బలమైన స్థానం సంపాదించుకోవడం ఆమె అసలు లక్ష్యమా అనే ప్రశ్న ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# టీవీ యాడ్స్‌పై 12 నిమిషాల పరిమితి ఎత్తివేత.. కేంద్రం కీలక నిర్ణయం

టీవీ ఛానెళ్ల ప్రకటనలపై 12 నిమిషాల పరిమితిని ఎత్తివేసిన కేంద్రం

పోటీని ప్రోత్సహించి వ్యాపార సౌలభ్యం పెంచడమే లక్ష్యమని వెల్లడి

2006లో తెచ్చిన ఈ నిబంధన ప్రస్తుత పరిస్థితులకు సరిపోదని స్పష్టీకరణ

డిజిటల్ మీడియాతో సమాన పోటీ కల్పించేందుకే ఈ నిర్ణయమని మంత్రిత్వ శాఖ వివరణ

గేజెట్ నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి



టెలివిజన్ ఛానెళ్ల ప్రసారాల్లో ప్రకటనల సమయంపై ఉన్న కీలక నిబంధనను కేంద్ర ప్రభుత్వం తొలగించింది. గంటకు 12 నిమిషాలు మాత్రమే ప్రకటనలు ప్రసారం చేయాలన్న పరిమితిని ఎత్తివేస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. టీవీ, డిజిటల్ మీడియా మధ్య సమాన పోటీని ప్రోత్సహించడం, వ్యాపార సౌలభ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. 1994 నాటి కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ నిబంధనల కింద 2006లో ఈ 12 నిమిషాల ప్రకటనల పరిమితిని ప్రవేశపెట్టారు. అయితే, అప్పటి నుంచి ఇప్పటివరకు టీవీ ప్రసార రంగంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది. 2006లో దేశంలో కేవలం 62 టీవీ ఛానెళ్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 900కు పైగా ఉందని గుర్తు చేసింది. ఆ రోజుల్లో అనలాగ్ పద్ధతిలో ఉన్న కేబుల్ టీవీ ప్రసారాల వల్ల ఛానెళ్ల సంఖ్య పరిమితంగా ఉండేది. కానీ, ఇప్పుడు కేబుల్ టీవీ రంగం పూర్తిగా డిజిటలైజ్ అయింది. డీటీహెచ్, కేబుల్ టీవీ, ఐపీటీవీ వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు 300 నుంచి 500కు పైగా ఛానెళ్లను అందిస్తూ ప్రేక్షకులకు విస్తృత ఎంపికలు కల్పిస్తున్నాయి. దీనివల్ల మార్కెట్‌లో పోటీతత్వం గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం పేర్కొంది. భారత్‌లో టీవీ రంగం 'పే' లేదా 'ఫ్రీ-టు-ఎయిర్' ఛానెల్ అనే దానితో సంబంధం లేకుండా ప్రకటనల ఆదాయంపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. మరోవైపు, డిజిటల్ మీడియా, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ప్రకటనలపై ఎలాంటి కాలపరిమితి నిబంధన లేదు. ఈ అసమాన పోటీ వాతావరణాన్ని సరిదిద్దేందుకే టీవీ ఛానెళ్లకు కూడా ఈ పరిమితిని తొలగించాలని నిర్ణయించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ నిబంధనలు-1994కు అవసరమైన సవరణలు చేసి, గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొంది.

## చిన్న గదిని పెద్దదిగా మార్చే టెక్నిక్..
# ఫర్నిచర్ ఇలా ఎంచుకుంటే చాలు!



- చిన్న గదులు విశాలంగా కనిపించాలంటే ఫర్నిచర్ ఎంపిక కీలకం
- నేలకు ఆనకుండా, కాళ్లున్న సోఫాలు, కుర్చీలు ఎంచుకోవాలి
- గ్లాస్ లేదా అద్దాల టేబుల్స్ వాడితే గది మరింత ఓపెన్‌గా కనిపిస్తుంది
- ఫర్నిచర్ ముందు కాళ్ల కిందకు వచ్చేలా పెద్ద రగ్గులు వాడాలి
- పైకప్పు ఎత్తుగా అనిపించేందుకు పొడవాటి కర్టెన్లు, ల్యాంప్స్ ఉపయోగించాలి

నగరాల్లో ఇరుకైన ఇళ్లలో నివసించే వారికి లివింగ్ రూం చిన్నగా ఉందనే భావన సర్వసాధారణం. అయితే, కొన్ని తెలివైన ఫర్నిచర్ ఎంపికలతో ఆ చిన్న గదినే విశాలంగా, స్టైలిష్‌గా మార్చుకోవచ్చని ఇంటీరియర్ డిజైనర్లు చెబుతున్నారు. ఫర్నిచర్ కొనేటప్పుడు ఒకే ఒక్క సింపుల్ టెక్నిక్ పాటిస్తే చాలు. నేరుగా నేలపై ఆనుకుని ఉండే సోఫాలు, కుర్చీలకు బదులుగా... కనీసం 4-5 అంగుళాల ఎత్తైన కాళ్లు ఉన్న ఫర్నిచర్‌ను ఎంచుకోవడమే ఆ రహస్యం. ఫర్నిచర్ కింద, చుట్టూ నేల కనిపించడం వల్ల గదిలో ఎక్కువ ఫ్లోర్ స్పేస్ ఉన్న భ్రమ కలుగుతుందని నిపుణులు వివరిస్తున్నారు. ఇది గదిని తేలికగా, ఓపెన్‌గా మార్చేస్తుంది. అదే సోఫాకు అంచులు (స్కర్ట్స్) ఉండటం, నేలను పూర్తిగా కప్పేసే ఫర్నిచర్ వాడటం వల్ల గది మరింత ఇరుకుగా, బరువుగా కనిపిస్తుంది. కాళ్లున్న ఫర్నిచర్‌తో పాటు గ్లాస్ లేదా అద్దాల సైడ్ టేబుల్స్ వాడితే గది మరింత ఓపెన్‌గా, ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఫర్నిచర్ ఎంపికతో పాటు దాని అమరిక కూడా చాలా ముఖ్యం. గదిని మొత్తం ఆక్రమించే భారీ సెక్షనల్ సోఫాకు బదులుగా, కాళ్లున్న ఎల్-ఆకారపు సోఫాను ఎంచుకోవడం మేలు. గదిని కుర్చీలతో నింపేయకుండా, అవసరమైన కొన్ని మల్టీ-ఫంక్షనల్ వస్తువులతో సర్దుకోవడం మంచిది. వీటితో పాటు మరికొన్ని చిట్కాలు కూడా గదిని విశాలంగా చూపడానికి సహాయపడతాయి. గదిలో పరిచే కార్పెట్ (తివాచీ) చిన్నగా కాకుండా, సోఫా, కుర్చీల ముందు కాళ్ల కిందకు సరిపోయేంత పెద్దదిగా ఉండాలి. ముదురు రంగులకు బదులుగా లేత రంగులు, గదిలోకి వెలుతురును ప్రతిబింబించే అద్దాలు, తేలికపాటి కర్టెన్లు వాడాలి. గది ఎత్తుగా కనిపించడానికి ఫ్లోర్ నుంచి సీలింగ్ వరకు ఉండే కర్టెన్లు, పొడవాటి ల్యాంప్స్, నిలువుగా ఉండే వాల్ ఆర్ట్ వంటివి ఉపయోగపడతాయి. ఈ చిన్న చిన్న మార్పుల ద్వారా గది అసలు సైజును మార్చకుండానే... దానిని ఎంతో విశాలంగా, ఆకర్షణీయంగా మార్చుకోవచ్చు.

# మీ ఇంటి బాల్కనీలోనే పండ్ల తోట.. ఇలా చేయండి!

- కుండీల్లో సులభంగా పెంచగలిగే పండ్ల మొక్కలు
- తక్కువ శ్రమ, నీటితోనే మంచి దిగుబడి
- జామ, దానిమ్మ వంటివి బాల్కనీలకు అనువైనవి
- కొన్ని నెలల్లోనే ఫలాలనిచ్చే స్ట్రాబెర్రీ మొక్కలు
- ఇంటిపట్టునే తాజా పండ్లు పొందే అవకాశం



ఇంట్లో పండించిన తాజా పండ్లను తినాలని చాలామందికి ఉంటుంది. కానీ, నగరాల్లో స్థలం లేకపోవడం, సమయం కేటాయించలేకపోవడం వంటి కారణాలతో చాలామంది ఆసక్తి ఉన్నా వెనకడుగు వేస్తుంటారు. అలాంటి వారి కోసం, తక్కువ శ్రమతో, చిన్న కుండీల్లోనే పెంచుకోగలిగే కొన్ని పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వీటి సంరక్షణకు ఎక్కువ సమయం కేటాయించకపోయినా, అప్పుడప్పుడు నీళ్లు పోయడం మర్చిపోయినా ఇవి తట్టుకుని నిలబడతాయి. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక కథనాన్ని ప్రచురించింది. బాల్కనీలు లేదా పరిమిత స్థలంలో పెంచుకునేందుకు అనువైన ఆ 5 మొక్కలేంటో ఇప్పుడు చూద్దాం.



జామ : ఈ జాబితాలో మొదటిది జామ మొక్క. ఇది ఎలాంటి నేలలోనైనా సులభంగా పెరుగుతుంది. అప్పుడప్పుడు నీళ్లు పోయడం మర్చిపోయినా తట్టుకుంటుంది. చీడపీడల బెడద కూడా తక్కువే. కనీసం ఒక అడుగు వ్యాసం ఉన్న కుండీలో నాటితే, ఒకటి లేదా రెండేళ్లలోనే ఫలాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది.

స్ట్రాబెర్రీ : వీలైనంత త్వరగా ఫలితాలు కావాలనుకునే వారికి స్ట్రాబెర్రీ ఉత్తమ ఎంపిక. నాటిన కొన్ని నెలల్లోనే తియ్యని పండ్లను అందిస్తుంది. దీనికి ఎక్కువ స్థలం కూడా అవసరం లేదు. వేలాడే కుండీలు లేదా చిన్నపాటి టబ్బుల్లో కూడా వీటిని సులువుగా పెంచుకోవచ్చు.

అంజీర్ : అంజీర్ మొక్కకు కూడా పెద్దగా శ్రద్ధ అవసరం లేదు. ఎండ తగిలే బాల్కనీలో పెడితే చాలు. దీనికి స్వీయ పరాగ సంపర్కం జరుగుతుంది కాబట్టి, ఫలాల కోసం మరో మొక్క అవసరం లేదు. కాకపోతే, క్రమం తప్పకుండా కొమ్మలను కత్తిరించడం అవసరం.

దానిమ్మ : దానిమ్మ మొక్క వేర్లు లోతుగా వెళ్లవు. అందుకే కుండీల్లో పెంచడానికి ఇది చక్కగా సరిపోతుంది. ఇది కూడా స్వీయ పరాగ సంపర్కం చేసుకుంటుంది. పండ్లు రాకముందు పూచే అందమైన నారింజ రంగు పూలు బాల్కనీకి ప్రత్యేక ఆకర్షణ ఇస్తాయి.

మల్బరీ : మల్బరీ మొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఎలాంటి వాతావరణంలోనైనా తట్టుకుని నిలబడుతుంది. కుండీల్లో పెంచేటప్పుడు కొమ్మలను తరచూ కత్తిరిస్తూ ఉంటే, మొక్క అదుపులో ఉంటుంది. ఒకసారి పెరగడం మొదలైతే, మంచి దిగుబడిని ఇస్తుంది.

అయితే, ఈ మొక్కల పెరుగుదల, కాపు అనేవి వాతావరణం, కుండీ సైజు, తీసుకునే సంరక్షణపై ఆధారపడి ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. మీ ప్రాంతానికి ఏ రకం మొక్కలు సరిపోతాయో తెలుసుకోవాలంటే స్థానిక నర్సరీ లేదా ఉద్యానవన నిపుణులను సంప్రదించడం ఉత్తమం. కాస్త ఆసక్తి ఉంటే చాలు... మీ ఇంటి బాల్కనీలోనే తాజా పండ్లను ఆస్వాదించవచ్చు.

# ఇరాన్‌కు 2 టన్నుల బంగారం..
## యూఏఈ సంచలన నిర్ణయం వెనుక కారణమేంటి?

పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ యూఏఈ సంచలన నిర్ణయం

ఇరాన్‌కు 2 టన్నుల బంగారం, బిలియన్ల కొద్దీ నిధులు విడుదల చేసినట్లు కథనాలు

దాడుల నుంచి రక్షణ పొందేందుకే ఈ నిర్ణయమన్న విశ్లేషణలు

అబుదాబి నుంచి టెహ్రాన్‌కు ప్రత్యేక విమానాలు వెళ్లినట్లు నిర్ధారణ

ఆరోపణలను గతంలోనే ఖండించిన యూఏఈ ప్రభుత్వం



పశ్చిమాసియాలో ఇరాన్.. అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు సంచలనం సృష్టిస్తున్నాయి. భవిష్యత్తులో జరగబోయే దాడుల నుంచి తమ దేశాన్ని రక్షించుకునేందుకు, తమ బ్యాంకుల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను యూఏఈ విడుదల చేసిందని ఈ కథనాల సారాంశం. వివరాల ప్రకారం, యూఏఈ సుమారు 2 టన్నుల బంగారం, బిలియన్ల డాలర్ల విలువైన నిధులను ప్రత్యేక విమానాల్లో ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. ఆగస్టు 11, 12 తేదీల్లో అబుదాబి నుంచి కొన్ని రాయల్ జెట్ విమానాలు ఇరాన్‌లోని మెహ్రాబాద్, పయామ్ విమానాశ్రయాలకు చేరుకొని, కొద్దిసేపటికే తిరిగి వెళ్లాయని ఏవియేషన్ వర్గాలు ధ్రువీకరించాయి. ఈ విమానాల్లోనే బంగారం, నగదు తరలించి ఉంటారని అంచనా వేస్తున్నారు. ఈ బంగారం విలువ సుమారు 283 మిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని సమాచారం. పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే, తమ భూభాగంపై ఇరాన్ ఎలాంటి దాడులకు పాల్పడకుండా స్పష్టమైన హామీ పొందేందుకే యూఏఈ ఈ చర్యకు దిగినట్లు అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తీవ్రమైన ఆర్థిక ఆంక్షలతో సతమతమవుతున్న ఇరాన్‌కు ఈ నిధుల విడుదల పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. అయితే, ఈ వార్తలపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. తమ దేశంలోని ఇరాన్ ఆస్తులను విడుదల చేస్తున్నట్లు వస్తున్న వార్తలను యూఏఈ విదేశాంగ శాఖ గతంలోనే ఖండించింది. విమానాలు ప్రయాణించిన మాట వాస్తవమే అయినా, వాటిలో బంగారం, నగదు తరలించారనడానికి కచ్చితమైన ఆధారాలు ఇంకా బయటకు రాలేదు. ఏది ఏమైనప్పటికీ, ఈ 'రెండు టన్నుల బంగారం' వ్యవహారం ప్రస్తుతం పశ్చిమాసియా దౌత్య వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..
## సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!


సూర్యుడి కరోనా వేడి రహస్యంపై కీలక ఆధారాలు సేకరించిన ఆదిత్య ఎల్1

భారత్ తొలి సోలార్ మిషన్ పరిశోధనలో వెల్లడైన కొత్త విషయాలు

ఉపరితలం కన్నా వాతావరణం కొన్ని మిలియన్ డిగ్రీలు వేడిగా ఉండటానికి కారణాలపై అధ్యయనం

సౌర తుఫాన్ల తర్వాత శక్తి ఎలా భర్తీ అవుతుందో వివరించిన భారత శాస్త్రవేత్తలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి



భారత అంతరిక్ష పరిశోధనలో ప్రతిష్ఠాత్మకమైన ఆదిత్య-ఎల్1 సౌర యాత్ర అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. సూర్యుడికి సంబంధించి దశాబ్దాలుగా అంతుచిక్కని ఓ అతిపెద్ద రహస్యాన్ని ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని భారత శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సూర్యుడి ఉపరితలం కన్నా దాని బాహ్య వాతావరణం (కరోనా) మిలియన్ల డిగ్రీల మేర అత్యంత వేడిగా ఎందుకు ఉంటుందనే మిస్టరీపై ఈ పరిశోధన కొత్త విషయాలను తెరపైకి తెచ్చింది. భారత్ మొట్టమొదటిసారిగా సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 నుంచి అందిన డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ వివరాలను వెల్లడించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన ప్రొఫెసర్ ఆర్. రమేశ్ నేతృత్వంలోని బృందం చేసిన ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. శాస్త్రవేత్తలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న ప్రశ్న.. సూర్యుడి ఉష్ణోగ్రత తీరు. సూర్యుడి కేంద్రంలో దాదాపు 1.5 కోట్ల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. కానీ, మన కంటికి కనిపించే ఉపరితలం (ఫొటోస్ఫియర్) వద్ద కేవలం 5,500 డిగ్రీలు మాత్రమే ఉంటుంది. ఆశ్చర్యకరంగా, ఉపరితలానికి ఎంతో దూరంలో ఉండే బాహ్య వాతావరణమైన కరోనాలో ఉష్ణోగ్రత సుమారు 20 లక్షల డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. కొన్నిసార్లు ఇది ఏకంగా 4 కోట్ల డిగ్రీలకు కూడా చేరుకుంటుంది. వేడి పుట్టే కేంద్రం నుంచి దూరంగా వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గాల్సింది పోయి, ఇలా విపరీతంగా పెరగడం భౌతిక శాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా అనిపించడంతో ఇది సౌర శాస్త్రంలో ఓ పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది. సూర్యుడి నుంచి వెలువడే సౌర జ్వాలలు (సోలార్ ఫ్లేర్స్), కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (సీఎంఈ) వంటి తీవ్రమైన సౌర తుపానులకు కరోనానే పుట్టినిల్లు. ఈ ప్రక్రియలో సూర్యుడు భారీ పరిమాణంలో శక్తిని, ఆవేశపూరిత కణాలను అంతరిక్షంలోకి విడుదల చేస్తాడు. దీనివల్ల భూమిపై అరోరాల వంటి అందమైన దృశ్యాలు ఏర్పడినప్పటికీ.. పవర్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, నావిగేషన్ వ్యవస్థలు, శాటిలైట్లపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రొఫెసర్ రమేశ్ ప్రకారం, సూర్యుడు సాధారణంగా తక్కువ చురుకుగా ఉన్నప్పుడు రోజుకు రెండు నుంచి మూడు సీఎంఈలను విడుదల చేస్తాడు. అదే 11 ఏళ్ల సౌర చక్రంలో గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు రోజుకు పదికి పైగా తుపానులను సృష్టిస్తాడు. ఈ క్రమంలో నిరంతరం శక్తిని కోల్పోతున్నప్పటికీ, కరోనా తన అత్యధిక ఉష్ణోగ్రతను ఎలా నిలబెట్టుకోగలుగుతుందనేది శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. ఒకవేళ ఆ కోల్పోయిన శక్తి తిరిగి భర్తీ కాకపోతే, సూర్యుడు క్రమంగా చల్లబడిపోయి, సౌర వ్యవస్థ మొత్తం ప్రభావితమయ్యేది. ఆదిత్య-ఎల్1 అందించిన డేటా, ఈ శక్తిని కరోనా ఎలా తిరిగి పొందుతుందో వివరిస్తోంది. సౌర తుపానుల ద్వారా శక్తిని కోల్పోయినప్పటికీ, కొన్ని ప్రత్యేక ప్రక్రియల ద్వారా కరోనా తన ఉష్ణోగ్రతను పునరుద్ధరించుకుంటుందని భారత శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో తేల్చారు. ఈ ఆవిష్కరణ సౌర భౌతిక శాస్త్రంలో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, భూమిపై సాంకేతిక వ్యవస్థలను ప్రభావితం చేసే సౌర తుపానులను మరింత కచ్చితంగా అంచనా వేయడానికి దోహదపడుతుంది.



# బాలాజీ అనురాధ హాస్పిటల్ ఘనంగా ప్రారంభం

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ.









నారాయణఖేడ్:అరుణ ప్రభ: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ అనురాధ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కె. మదన్ మోహన్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక వైద్య పరికరాలతో పాటు నిపుణులైన వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి, పేద మరియు సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. బాలాజీ అనురాధ హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ నారాయణఖేడ్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలు, అత్యవసర చికిత్సలను నిరంతరం



అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, నగేష్ కుమార్ శేట్కర్, మున్సిపల్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వైద్యులు, పట్టణ ప్రముఖులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలి



అల్వాల్(అరుణ ప్రభ): తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిలపక్ష తెలంగాణ ఉద్యమకారుల నాయకులు డిమాండ్ చేశారు. అల్వాల్ జేఏసీ ప్రాంగణంలో అఖిలపక్ష తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులు ఎన్నో ఇబ్బందులు, కేసులు, ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటూ రాష్ట్ర సాధన కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు అందించాలని పత్రికాముఖంగా డిమాండ్ చేశారు. అర్హులైన ఉద్యమకారులను గుర్తించి ఎలాంటి జాప్యం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకురావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారిని ప్రభుత్వం విస్మరించకుండా వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు ఏర్పుల దయాకర్, శోభన్ బాబు, రవి, సురేష్, అనిల్ రాజు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్ణ అభిషేకం



అల్వాల్(అరుణ ప్రభ): శుభ శనివారం సందర్భంగా అల్వాల్‌లోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, అనంతరం స్వర్ణ అభిషేకం వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వర్ణ అభిషేకాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభ శనివారం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటే సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తులు విశ్వసించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య చైర్మన్ సంజయ్ రాజగోపాల్ సైన్సర్, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామారావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునిగడప, పలుగుగడ్డలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



జగదేవపూర్(అరుణ ప్రభ): సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని మునిగడప, పలుగుగడ్డ గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు బాలయ్య, కనకయ్యల చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. పాత రేషన్ కార్డుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి నిరుపేద



కుటుంబానికి చేరేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు బాలయ్య, కనకయ్యతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



జగదేవపూర్(అరుణ ప్రభ): జగదేవపూర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపెల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను చేరవేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన



కుటుంబాలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. పేదలు, అర్హులైన లబ్ధిదారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇదే ప్రజా ప్రభుత్వం అని పేర్కొంటూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ టౌన్ అధ్యక్షుడు కొత్త నర్సింహారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు గాల్ రెడ్డి, గుబ్బ శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాగుల నర్సింలు, నాయకులు దయాకర్ రెడ్డి, అమర రాము, ఎం.డి. అజీజ్, పేర్ల వెంకటేష్, ఎం.డి. అబ్బు, దాచారం మహేష్, వార్డు సభ్యులు దండే వెంకటేష్, రాగుల విష్ణుప్రియ, మల్లేష్, తాటిపాముల ఆంజనేయులు, కొత్త మధుసూదన్ రెడ్డి, కొంపెల్లి మౌనిక నర్సింలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెడీ.. అర్ధరాత్రి నుంచి విమాన సర్వీసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురంలో కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్నాయి. దీనితో పాటు, విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లోని (ఐఎన్ఎస్ డేగా) సివిల్ ఎన్‌క్లేవ్‌లో వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఈ అర్ధరాత్రి 12:01 గంటల నుంచి భోగాపురం విమానాశ్రయం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో అన్ని విమానయాన సంస్థలు తమ సేవలను విశాఖపట్నం నుంచి భోగాపురానికి మార్చాయి. తొలిరోజే హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, తిరుపతి వంటి నగరాలకు 31 సర్వీసులు నడపడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాత విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న 'ఝ' ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ కోడ్‌ను కూడా భోగాపురం విమానాశ్రయానికి బదిలీ చేశారు. అయితే, జాతీయ అత్యవసర పరిస్థితులు, భారత వైమానిక దళం, ఇతర రక్షణ దళాలు, పోలీసు, ప్రభుత్వ ప్రత్యేక వీఐపీ విమానాల రాకపోకలకు మాత్రం విశాఖ ఎయిర్‌పోర్ట్‌ను వినియోగించనున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1న ఈ విమానాశ్రయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుమారు రూ. 4,727 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 31 నెలల్లోనే పూర్తయి, దేశంలో అత్యంత వేగంగా నిర్మించిన విమానాశ్రయాల్లో ఒకటిగా నిలిచింది. షెడ్యూల్ కంటే దాదాపు ఐదు నెలల ముందే దీని నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఈ ఎయిర్‌పోర్ట్‌కు ఇప్పటికే డీజీసీఏ ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు అవసరమైన అన్ని భద్రత, అగ్నిమాపక, పర్యావరణ అనుమతులు లభించాయి. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించేలా దీన్ని రూపొందించారు. భవిష్యత్తులో దీని సామర్థ్యాన్ని ఏటా 4 కోట్ల మంది ప్రయాణికులకు పెంచేలా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రలోని పూర్వపు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఆర్థిక వృద్ధి, పర్యాటకం, పారిశ్రామిక పెట్టుబడులు, ఎగుమతులు, లాజిస్టిక్స్, ఏరోస్పేస్, రక్షణ రంగాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ సమీకృత ప్రాజెక్టు మొత్తం 2,703.26 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 2,203.32 ఎకరాలు విమానాశ్రయానికి, 500 ఎకరాలు ఏవియేషన్ హబ్‌కు, 136.63 ఎకరాలు ఏవియేషన్ యూనివర్సిటీ/ఎడ్యుసిటీకి కేటాయించారు. ఎయిర్‌పోర్ట్‌లోని 3,800 మీటర్ల పొడవైన కోడ్-ఇ రన్‌వే బోయింగ్ 777, బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్, ఎయిర్‌బస్ ఏ330, ఏ340 వంటి భారీ విమానాలను సైతం హ్యాండిల్ చేయగలదు. దేశీయ, అంతర్జాతీయ కార్యకలాపాలకు మద్దతుగా అత్యాధునిక ఎయిర్‌ఫీల్డ్ లైటింగ్, నావిగేషన్ వ్యవస్థలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయం మొదలైందని చెప్పవచ్చు.












CORPORATE OFFICE:SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267,HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070.TG. CELL. 9348313999/8885727777.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889